

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక


## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326


రంగారెడ్డి | సంపుటి : 3 | సంచిక : 113 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | శనివారం 30 ఆగస్టు 2025 | వెల : 4/-





## బీజేపీ, బీఆర్ఎస్... విలీనమేనా?

- అన్నింటికంటే ఎక్కువగా వరదల్లో ఈ బురద రాజకీయం ఎందుకంటూ ఇద్దరు ఒక మెట్టు దిగి ఉండవచ్చు
- అంతమాత్రాన అది అక్కడితోనే ఆగిపోదు. ఇప్పుడు అసలే సోషల్ మీడియా కాలం..
- చీమ చిట్టుకు మన్నా సరే రకరకాల ప్రచారాలు.. రకరకాల ఊహాగానాలు తెరపైకి వస్తాయి.
- 2028 ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో ఇదే జరుగుతుంది.. ఇప్పటికే చర్చలు పూర్తయ్యాయి
- అందువల్లే బిజెపి నాయకులు గులాబీ నాయకుల మీద..
- గులాబీ నాయకులు బిజెపి నాయకుల మీద విమర్శలు చేయడం లేదని రాజకీయ విశ్లేషణలు సాగుతున్నాయి

హైదరాబాద్

బండి సంజయ్, కేటీఆర్ యాదృచ్ఛికంగానే కలిసి ఉండవచ్చు.. వరద బాధితులను కాపాడాలనే కృత నిశ్చయం వారిద్దరిలోనూ ఉండవచ్చు. అన్నింటికంటే ఎక్కువగా వరదల్లో ఈ బురద రాజకీయం ఎందుకంటూ ఇద్దరు ఒక మెట్టు దిగి ఉండవచ్చు. అంతమాత్రాన అది అక్కడితోనే ఆగిపోదు. ఇప్పుడు అసలే సోషల్ మీడియా కాలం.. చీమ చిట్టుకు మన్నా సరే రకరకాల ప్రచారాలు.. రకరకాల ఊహాగానాలు తెరపైకి వస్తాయి. ఆ తర్వాత జరగాల్సిన పని జరిగిపోతూ ఉంటుంది. దానివల్ల సమాజానికి ఉపయోగం ఉంటుందా.. లేదా.. అనే విషయాలను పక్కన పెడితే జరగాల్సిన చర్చ జరుగుతూనే ఉంటుంది. ఇప్పుడు తెలంగాణలో కూడా ఒక రకమైన చర్చ నడుస్తోంది.బండి సంజయ్, కేటీఆర్ పరస్పరం తారసపడ్డారు కాబట్టి.. ఇదేది యాదృచ్ఛికమైన కలయిక కాదు. వారిద్దరూ - మిగతా3లో



## యూరియా సరఫరాలో ఫలిస్తున్న ప్రభుత్వ ప్రయత్నాలు

- వచ్చే రెండు రోజుల్లో 21,325 మెట్రిక్ టన్నుల యూరియా
- తెలంగాణ కాంగ్రెస్ నేతల ఒత్తిడి వల్ల కేంద్ర ప్రభుత్వం యూరియాను సరఫరా
- యూరియా కొరతతో కొంతమంది రాజకీయలు చేశారు
- యూరియాను త్వరలోనే అన్ని జిల్లాలకు సరఫరా చేస్తాం

హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర దుమారం రేపిన యూరియా కొరతకు తెరపడిందని చెప్పవచ్చు. యూరియా సరఫరాలో రాష్ట్ర ప్రభుత్వ ప్రయత్నాలు ఫలిస్తున్నట్లు తెలుస్తోంది. వచ్చే రెండు రోజుల్లో గద్వాల, పెద్దపల్లి, జగిత్యాల, వరంగల్, సనత్ నగర్, జడ్చర్ల, కరీంనగర్, పందిళ్లపల్లి, గజ్వేల్, మిర్యాలగూడ, నాగిరెడ్డిపల్లికి 21,325 మెట్రిక్ టన్నుల యూరియా చేరుకోనున్నట్లు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు తెలిపారు. సెప్టెంబర్ మొదటి వారంలోగా గంగవరం, దామ్ర, కరాయికల్ పోర్టుల నుంచి మరో 29,700 మెట్రిక్ టన్నుల యూరియా రానున్నట్లు - మిగతా3లో

## కంటైనర్ కిచెన్లకు ప్రాధాన్యమివ్వాలి

- పాఠశాలలు, కళాశాలలు, ప్రొఫెషనల్ కోర్సులు బోధించే కళాశాలల్లో విద్యార్థులు, బోధనా సిబ్బందికి ఫేషియల్ రికగ్నేషన్ తప్పనిసరి
- ముఖ గుర్తింపుతో హాజరు శాతం మెరుగవడంతో పాటు ప్రొఫెషనల్ విద్యాసంస్థల్లో లోటుపాట్లను అరికట్టవచ్చు
- నిర్మాణాల నాణ్యతా ప్రమాణాలు, పర్యవేక్షణ, నిధుల మంజూరు, జవాబుదారీతనం కోసం ఒకే విభాగం కింద ఉండాలి



హైదరాబాద్

పాఠశాల నుంచి విశ్వవిద్యాలయాల వరకు విద్యా బోధనలో నాణ్యతా ప్రమాణాలు మరింత పెంచాలని ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి అధికారులకు సూచించారు. పాఠశాలలు, కళాశాలలు, ప్రొఫెషనల్ కోర్సులు బోధించే కళాశాలల్లో విద్యార్థులు, బోధనా సిబ్బందికి ఫేషియల్ రికగ్నేషన్ తప్పనిసరి చేయాలని సీఎం ఆదేశించారు. ముఖ గుర్తింపుతో హాజరు శాతం మెరుగవడంతో పాటు ప్రొఫెషనల్ విద్యాసంస్థల్లో లోటుపాట్లను అరికట్టవచ్చున్నారు. విద్యాశాఖపై ఐసీసీలో సీఎం సమీక్ష నిర్వహించారు. విద్యాశాఖ పరిధిలో అదనపు గదులు, వంట గదులు, మూత్రశాలలు, మరుగుదొడ్లు, ప్రహరీల నిర్మాణం వేర్వేరు విభాగాలు - మిగతా3లో



## ‘ఓటు చోరీ’తోనే నాడు ఓడిపోయా..

- సిద్ధరామయ్య సెల్ఫ్ గోల్!
- “1991లో లోక్‌సభ ఎన్నికల్లో పోటీచేసి ఓడిపోయా
- ఆ ఎన్నికల్లో అవకతవకలు జరగడం వల్లే ప్రతికూల ఫలితం వచ్చింది



## ఏమాత్రం సిగ్గున్నా క్షమాపణలు చెప్పాల్సిందే

- “రెండు రోజుల కిందట జరిగిన ఘటన..ప్రతీ ఒక్కరినీ బాధించింది
- మోదీ తల్లి ఒక పేద కుటుంబంలో విలువలతో బిడ్డలను పెంచింది
- అలాంటి తల్లి జీవితాన్ని అవమానించడాన్ని భారతీయలెవరూ సహించలేరు
- రాజకీయ జీవితంలో ఇంతకన్నా దిగజారుడు తనం ఇంకొటి లేదు



## ఇది కదా అసలు నిజం

### రేవంత్ సర్కార్‌పై కేటీఆర్ ట్వీట్

- గత నాలుగు నెలల్లో సగటు నెలవారీ వడ్డీ చెల్లింపు కేవలం రూ. 2,300 కోట్లు మాత్రమే
- ప్రతి నెలా రూ. 7,000 కోట్ల రుణ వడ్డీ చెల్లిస్తోందని తప్పుడు ప్రచారం చేస్తున్నారు
- అయితే, కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) నివేదిక ఈ వాదన తప్పని తేల్చింది

హైదరాబాద్

తెలంగాణలో కొత్త ప్రభుత్వం వచ్చాక ఆర్థిక పరిస్థితిపై ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందంటూ రేవంత్ ప్రభుత్వంపై మాజీ మంత్రి , బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. ప్రతి నెలా రూ. 7,000 కోట్ల రుణ వడ్డీ చెల్లిస్తోందని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. అయితే, కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) నివేదిక ఈ వాదన తప్పని తేల్చిందని ఆయన స్పష్టం చేశారు. గత నాలుగు నెలల్లో సగటు నెలవారీ వడ్డీ చెల్లింపు కేవలం రూ. 2,300 కోట్లు మాత్రమేనని కేటీఆర్ ట్వీట్ చేశారు. అయితే, కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్(కాగ్) నివేదిక ఈ వాదన తప్పని తేల్చిందని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం దుష్ప్రచారానికి పాల్పడుతుందంటూ - మిగతా3లో

## అందుకు భారత్-చైనా కలిసి పని చేయాలి

- ప్రధాని నరేంద్ర మోదీ
- ప్రపంచ ఆర్థిక క్రమానికి ఓ స్థిరత్వాన్ని తీసుకురావాలంటే ఇరుదేశాలు ముందడుగు వేయక తప్పదు
- భారత్-చైనాల మధ్య బలపడనున్న స్థిరమైన, స్నేహపూర్వక ద్వైపాక్షిక సంబంధాలు ప్రాంతీయ, ప్రపంచ శాంతి, శ్రేయస్సుపై సానుకూల ప్రభావాన్ని చూపుతాయి



# ఏమాత్రం సిగ్గున్నా క్షమాపణలు చెప్పాల్సిందే




కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ బిహార్‌లో చేపట్టిన ఓటర్ అధికార్ యాత్రలో కొందరు ప్రధాని మోదీ మోదీ తల్లి హీరాబెన్‌ని దూషిస్తూ అనుచిత వ్యాఖ్యలు చేశారని బీజేపీ ఆరోపిస్తున్న సంగతి తెలిసిందే. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు ఓ వ్యక్తిని అరెస్ట్ కూడా చేశారు. ఈ పరిణామంపై బీజేపీ అగ్రనేత, కేంద్ర హోం మంత్రి అమిత్ షా తీవ్రంగా స్పందించారు. నరేంద్రమోదీని, మోదీ తల్లిని దూషించిన ఘటనను అమిత్ షా తీవ్రంగా ఖండించారు. శుక్రవారం అసోం గువాహటి రాజ్‌భవన్‌లో బ్రహ్మపుత్రా వింగ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో షా మాట్లాడుతూ.. "రాహుల్ గాంధీకి ఏమాత్రం సిగ్గున్నా.. మోదీకి, ప్రాణాలతో లేని ఆయన తల్లికి, ఈ దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని క్షమాపణలు చెప్పాలి"అని డిమాండ్ చేశారు. "రెండు రోజుల కిందట జరిగిన ఘటన..ప్రతీ ఒక్కరినీ బాధించింది. మోదీ తల్లి ఒక పేద కుటుంబంలో విలువలతో బిడ్డలను పెంచింది. అలాంటి తల్లి జీవితాన్ని అవమానించడాన్ని భారతీయలెవరూ సహించలేరు. రాజకీయ జీవితంలో ఇంతకన్నా దిగజారుడు తనం ఇంకొటి లేదు. దీన్ని నేను తీవ్రంగా ఖండిస్తున్నా. రాహుల్ గాంధీకి ఏ కొంచెం సిగ్గు మిగిలి ఉన్నా క్షమాపణలు చెప్పాలి" అని అమిత్ షా డిమాండ్ చేశారు. బీహార్‌లో తన యాత్ర ద్వారా రాహుల్ గాంధీ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు. ఆయన నాయకత్వంలో కాంగ్రెస్ రాజకీయాలు అట్టడుగుస్థాయికి చేరాయి. ప్రతి కాంగ్రెస్ నాయకుడు మోదీపై అవమానకరమైన పదాలు ఉపయోగిస్తున్నారు. రాజకీయాల్లో ద్వేష సంస్కృతిని వ్యాప్తి చేస్తోంది కాంగ్రెస్సే. కాంగ్రెస్ ఎంత ఎక్కువ దూషణలు చేస్తే.. బీజేపీ అంత మంచిది.. అంత ఎక్కువగా గెలుస్తుంది కూడా" అని అమిత్ షా వ్యాఖ్యానించారు. బిహార్‌లో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో రాహుల్, ఆర్జేడీ నేత తేజస్వీయాదవ్ యాత్ర నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. రెండ్రోజుల కిందట దుర్భంగా పట్టణంలో నిర్వహించిన సభలో కొందరు కాంగ్రెస్ కార్యకర్తలు మోదీ, ఆయన తల్లిని దూషిస్తూ వ్యాఖ్యలు చేశారని బీజేపీ ఆరోపించింది. దీనికి సంబంధించి ఆ పార్టీ నేతలు పట్నాలోని కొత్వాలి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు కూడా చేశారు. ఈ ఘటనకు సంబంధించిన కొన్ని వీడియోలు పలు అనధికారిక ఖాతాల్లో అప్‌లోడ్ అయ్యాయి. అందులో కొందరు గుర్తుతెలియని వ్యక్తులు మోదీని హిందీలో దూషిస్తున్నట్టుగా చూపుతున్న వీడియో క్లిప్పులు ఉన్నాయి. ఇదిలా ఉంటే.. ఈ పరిణామంపై కాంగ్రెస్ ఇప్పటిదాకా స్పందించలేదు.

# అందుకు భారత్-చైనా కలిసి పని చేయాలి



**టోక్యో:** భారత్, చైనా కలిసి పని చేయాల్సిన అవసరముందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ప్రస్తుతం ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో అస్థిరత దృష్ట్యా.. ప్రపంచ ఆర్థిక క్రమానికి ఓ స్థిరత్వాన్ని తీసుకురావాలంటే ఇరుదేశాలు ముందడుగు వేయక తప్పదన్నారు. డ్రాగన్‌తో పరస్పర గౌరవం, ఆసక్తి, సున్నితత్వంతో వ్యవహరిస్తూ.. వ్యూహాత్మక, ద్వైపాక్షిక సంబంధాలను ముందుకు తీసుకువెళ్లడానికి భారత్ సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. జపాన్‌లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు. భారత్-చైనాల మధ్య బలపడనున్న స్థిరమైన, స్నేహపూర్వక ద్వైపాక్షిక సంబంధాలు ప్రాంతీయ, ప్రపంచ శాంతి, శ్రేయస్సుపై సానుకూల ప్రభావాన్ని చూపుతాయన్నారు. చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ ఆహ్వానం మేరకు జపాన్ పర్యటన అనంతరం చైనాకు వెళ్లనున్నట్లు మోదీ తెలిపారు. గతేడాది ఓ కార్యక్రమంలో అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో పలు ద్వైపాక్షిక అంశాల గురించి చర్చించినట్లు పేర్కొన్నారు. పలు సవాళ్ల పరిష్కారానికి, కమ్యూనికేషన్‌ను మెరుగుపరుచు కోవడానికి భారత్, చైనాలు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు.

**శాంతియుత చర్చలే పరిష్కారం..**

రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ముగించడానికి శాంతియుత పరిష్కారాన్ని కనుగొనాలని తాను ఇరుదేశాలకు సూచించినట్లు ప్రధాని మోదీ తెలిపారు. యుద్ధం వల్ల ఇరుదేశాలు పాలన, వాతావరణం, ఆహారం, ఇందన భద్రత, ఆర్థిక ఒత్తిడి వంటి అనేక సమస్యలు ఎదుర్కొంటున్నాయని.. ప్రజల ప్రాణాలు ప్రమాదంలో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ చర్యలు ఆయా దేశాల అభివృద్ధిపైనా తీవ్ర ప్రభావం చూపుతున్నాయన్నారు. కాబట్టి పుతిన్, జెలెన్‌స్కీ స్వయంగా చర్చించుకొని ఓ ఒప్పందానికి రావాలని సూచించినట్లు వెల్లడించారు. ప్రస్తుతం జపాన్ పర్యటనలో ఉన్న మోదీ ఆ దేశ ప్రధాని ఇషిబాతో భేటీ కానున్నారు. ఏఐ, సెమీ కండక్టర్లు, బుల్లెట్ రైలు, పెట్టుబడులే అజెండాగా వీరి మధ్య ద్వైపాక్షిక చర్చ జరగనుంది. అక్కడి నుంచి ప్రధాని మోదీ నేరుగా చైనా (%వీశీఐఱ జష్ట్రఱఅఱ ఎఱఅంశ్%) వెళ్లనున్నారు. ఆగస్టు 31, సెప్టెంబరు 1వ తేదీల్లో తియాంజిన్ వేదికగా జరిగే షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీఓ) శిఖరాగ్ర సదస్సులో ఆయన పాల్గొంటారు. 2020లో లద్దాఖ్ సరిహద్దుల్లో భారత్-చైనా సైనికుల మధ్య ఘర్షణల అనంతరం ప్రధాని మోదీ చైనాను సందర్శిస్తుండటం ఇదే మొదటిసారి కావడంతో ఈ పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది.

# మూడు లక్షల ఓటర్లకు ఈసీ నోటీసులు



ంంంంబీహార్ ఓటర్ల జాబితాపై కొనసాగుతున్న ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్‌ఐఆర్) మరో మలుపు తీసుకుంది. తాజాగా భారత ఎన్నికల కమిషన్(ఈసీఐ) బీహార్‌లో ఉంటున్న మూడు లక్షల మంది ఓటర్లకు నోటీసులు జారీ చేసింది. వీరు బంగ్లాదేశ్, నేపాల్, ఆఫ్ఘనిస్తాన్‌కు చెందినవారిగా అనుమానిస్తూ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు (ఈఆర్‌ఓ)నోటీసులను పంపారు. రాష్ట్రంలో కొన్ని లక్షల మంది ఓటరు సవరణల కోసం సమర్పించిన పత్రాలలో వ్యత్యాసాలు కనిపించిన దరిమిలా వారికి ఈసీ నోటీసులు జారీ చేసింది. మొత్తం మూడు లక్షలమంది ఈ తరహా నోటీసులు అందుకున్నారు. వారి పత్రాలలో వ్యత్యాసాలు ఎందుకు ఉన్నాయో వివరించేందుకు వారికి ఈసీఐ ఏడు రోజులు గడువు ఇచ్చింది. 'మూడు లక్షల మంది ఎస్‌ఐఆర్ ప్రకారం ముసాయిదా ఓటర్ల జాబితాలో తమ పేరు నమోదు చేసుకున్నారు. అయితే వారి పత్రాల పరిశీలనలో వ్యత్యాసాలు కనిపించాయి. దీంతో క్షేత్ర స్థాయిలో తనిఖీలు జరిగాయి. ఫలితంగా వీరు బంగ్లాదేశ్, మయన్మార్ లేదా నేపాల్ నుండి వచ్చి ఉండవచ్చనే అనుమానాలు నెలకొన్నాయని అని ఒక అధికారి మీడియాకు తెలిపారు. ఈసీ నోటీసులు పంపి, వివరణ కోరిన ఓటర్లలో అత్యధికులు తూర్పు చంపారణ్, పశ్చిమ చంపారణ్, మధుబని, కిషన్‌గంజ్, పూర్ణియా, కతిహార్, అరారియా సుపాల్ జిల్లాలకు చెందినవారున్నారు. ఈసీఐ భారీ సంఖ్యలో ఓటర్లకు నోటీసులు జారీ చేసిన దరిమిలా, బీజేపీ దీనిపై స్పందిస్తూ, ఈ ప్రాంతం బంగ్లాదేశీయులు, రోహింగ్యాల అక్రమ వలసలకు కేంద్రంగా ఉందని ఆరోపించింది. కాగా ఎన్నికల జాబితాపై కొనసాగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్‌ఐఆర్)పై వివిధ రాజకీయ పార్టీలు అభ్యంతరాలను వ్యక్తం చేశాయి.

# అమెరికాలో మాదిరిగా 'సరిహద్దు గోడ' కావాలా?- కేంద్రానికి సుప్రీం ప్రశ్న



ఇంటర్నెట్ డెస్క్: దేశంలో అక్రమ వలసదారులను అడ్డుకునేందుకు అమెరికాలో మాదిరిగా సరిహద్దు గోడ కట్టాలనుకుంటున్నారా? అని కేంద్ర ప్రభుత్వాన్ని సుప్రీం కోర్టు ప్రశ్నించింది. జాతీయ భద్రత, దేశ సమగ్రతకు సంబంధించిన అంశాలు ఇమిడి ఉన్నప్పటికీ.. భారతీయులు పొరుగు దేశాలతో భాషా, సాంస్కృతిక వారసత్వాన్ని పంచుకుంటున్నారన్నారని పేర్కొంది. సరిహద్దుల ద్వారా వేరుగా ఉన్నా.. ఒకే భాష మాట్లాడుతున్న విషయాన్ని గుర్తుంచుకోవాలని అభిప్రాయపడింది. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వ వైఖరి ఏంటనే విషయాన్ని తెలియజేయాలన్నది. వలసదారులను అక్రమంగా నిర్బంధించి పంపించి వేస్తున్నారన్న ఆరోపణలపై దాఖలైన పిటిషన్‌ను జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మల్యా బాగ్చీ, జస్టిస్ విపుల్ మనుభాయ్ పంచోలీల ధర్మాసనం విచారించింది. ఈ సందర్భంగా బెంగాలీ మాట్లాడే వారిని తీసుకెళ్లి బలవంతంగా బంగ్లాదేశ్‌కు పంపిస్తున్నారని పిటిషన్ తరఫు న్యాయవాది ప్రశాంత్ భూషణ్ ఆరోపించారు. జాతీయత నిర్ధరణ అయ్యే వరకూ పంపించకుండా వలసదారులకు ఉపశమనం కలిగించాలని కోరారు. కేంద్రం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపిస్తూ.. బెంగాలీ మాట్లాడే వలసదారులను బంగ్లాదేశ్ పౌరులుగా అనుమానిస్తూ నిర్బంధిస్తున్నారని ఆరోపిస్తూ పశ్చిమ బెంగాల్ వెల్ఫేర్ బోర్డు దాఖలు చేసిన పిటిషన్‌పై అభ్యంతరం వ్యక్తం చేశారు. బాధిత పార్టీలు ఎవరూ కోర్టు ముందు హాజరు కాలేదన్నారు. దీనికి ధర్మాసనం స్పందిస్తూ.. వనరుల కొరత కారణంగా వాళ్లు న్యాయస్థానానికి రాకపోయి ఉండవచ్చని అభిప్రాయపడింది. న్యాయవాది ప్రశాంత్ భూషణ్‌ను ఉద్దేశిస్తూ మాట్లాడిన మెహతా.. అమెరికా వ్యక్తులకు సాయం చేయడంతోపాటు కోర్టును ఆశ్రయించడంలో వారికి ఇటువంటి ప్రజాస్ఫూర్తి కలిగిన వ్యక్తులు తప్పకుండా సాయం చేయాలని అన్నారు. ఇందుకు జస్టిస్ బాగ్చీ స్పందిస్తూ.. భారత్‌లోకి అక్రమ వలసదారులు ప్రవేశించకుండా అడ్డుకోవాలంటే అమెరికాలో మాదిరిగా సరిహద్దు గోడ కట్టాలనుకుంటున్నారా? అని సొలిసిటర్ జనరల్‌ను ప్రశ్నించారు. దీనికి మెహతా బదులిస్తూ.. అటువంటిదేమీ లేదన్నారు. అయితే, పిటిషనర్ ఆరోపిస్తున్నప్పటికీ.. వీటికి సంబంధించి కచ్చితమైన ఫిర్యాదులేమీ లేవని ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. జాతీయ భద్రత, దేశ సమగ్రతకు సంబంధించిన అంశాలు ఇందులో ఇమిడి ఉన్నప్పటికీ.. బెంగాలీ, పంజాబీ భాషలు మాట్లాడే భారతీయులు పొరుగుదేశాలతో భాషా, సాంస్కృతిక వారసత్వాన్ని పంచుకుంటున్నారని, సరిహద్దుల ద్వారా వేరుగా ఉన్నా, ఒకే భాష మాట్లాడుతున్న విషయాన్ని గుర్తుంచుకోవాలని చెప్పింది. ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వం తన వైఖరిని స్పష్టం చేయడంతోపాటు, వీరిని వెనక్కి పంపించేందుకు అనుసరిస్తున్న ప్రామాణిక నిర్వహణ విధానాలు ఏంటనే విషయాన్ని తెలియజేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ కేసులో గుజరాత్ ప్రభుత్వాన్ని కూడా పార్టీగా చేర్చుతున్నట్లు సుప్రీం ధర్మాసనం వెల్లడించింది.

## 'ఓటు చోరీ'తోనే నాడు ఓడిపోయా..



**ఇంటర్నెట్ డెస్క్:** 'ఓటు చోరీ' పేరుతో భాజపాతో పాటు ఎన్నికల సంఘంపై తీవ్ర ఆరోపణలు చేస్తోన్న కాంగ్రెస్.. బిహార్‌లో 'ఓట్ అధికార్ యాత్ర' చేపట్టింది. ఇదే సమయంలో కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య చేసిన వ్యాఖ్యలు ఆ పార్టీని చిక్కుల్లో పడేలా చేశాయి. గతంలో జేడీఎస్ అభ్యర్థిగా తాను ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయానని, దానికి ఓట్ల చోరీనే కారణమంటూ వ్యాఖ్యానించారు. దీంతో ముఖ్యమంత్రి తన సొంత పార్టీ తీరును బయటపెట్టారని భాజపా కౌంటర్ ఇచ్చింది. "1991లో లోక్‌సభ ఎన్నికల్లో పోటీచేసి ఓడిపోయా. ఆ ఎన్నికల్లో అవకతవకలు జరగడం వల్లే ప్రతికూల ఫలితం వచ్చింది. దానిపై అడ్వకేట్ రవి వర్మ ద్వారా కేసు కూడా దాఖలు చేశా. ఆయన పైసా తీసుకోకుండా నా తరఫున పోరాడారు" అని సిద్ధరామయ్య వివరించారు. రాష్ట్ర మాజీ అడ్వకేట్ జనరల్‌గా చేసిన రవివర్మ కుమార్ సన్మాన కార్యక్రమంలో సీఎం చేసిన ఈ వ్యాఖ్యలు సొంత పార్టీని చిక్కుల్లో పడేశాయి. 1991 లోక్‌సభ ఎన్నికల్లో జేడీఎస్ అభ్యర్థిగా సిద్ధరామయ్య పోటీ చేయగా.. కాంగ్రెస్ తరఫున బసవరాజ్ పాటిల్ అన్వారీ పోటీ చేశారు. సుమారు 11వేల ఓట్ల మెజార్టీతో బసవరాజ్ గెలుపొందారు. ఎన్నికల్లో అవకతవకలు జరగడం వల్లే తాను ఓడిపోయానని ఆరోపించిన సిద్ధరామయ్య.. ఆ ఎన్నికల తీర్పును కర్ణాటక హైకోర్టులో సవాల్ చేశారు. కౌంటింగ్ అధికారులు దాదాపు 22వేల ఓట్లను చెల్లనివిగా ప్రకటించడంతోనే తాను ఓడిపోయాయని, లేదంటే అదే మెజార్టీతో గెలిచేవాడినని అప్పట్లో పేర్కొన్నారు.

**భాజపా విమర్శలు..**

సీఎం సిద్ధరామయ్య చేసిన వ్యాఖ్యలను భాజపా ప్రధానంగా ప్రస్తావిస్తూ కాంగ్రెస్‌పై విమర్శలు గుప్పించింది. కాంగ్రెస్ 'ఓటు చోరీ'పై గతంలో పోరాటం చేసిన వ్యక్తి.. అదే కాంగ్రెస్ తరఫున 'ఓట్ అధికార్' యాత్రలో పాల్గొనడం విడ్డూరమని పేర్కొంది. అప్పుడు బ్యాలెట్ పేపర్లపై, ఇప్పుడు ఓటరు జాబితాపై ఆరోపణలు చేస్తున్నారంటూ భాజపా సీనియర్ నేత అమిత్ మాలవీయ కాంగ్రెస్ నేతలపై మండిపడ్డారు.

## భారత్‌లో సీఎన్‌జీ నెట్‌వర్క్ విస్తరిస్తోంది

## 2030 నాటికి భారత్‌లో 18వేల సీఎన్‌జీ స్టేషన్లు



క్లీన్ ఎనర్జీ కింద భారత్‌లో 2030 నాటికి సీఎన్‌జీ స్టేషన్ల సంఖ్యను రెట్టింపు చేస్తామని.. దాంతో మొత్తం 18వేలకు చేరుతాయని కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరీ వెల్లడించారు. సోషల్ మీడియా పోస్ట్‌లో వన్ నేషన్, వన్ గ్యాస్ గ్రిడ్ పథకం కింద సాధించిన విజయాలను హైలైట్ చేశారు. 2014లో దేశంలో కేవలం 738 సీఎన్‌జీ స్టేషన్లు మాత్రమే ఉన్నాయని.. ఈ సంఖ్య నేడు 8,150కి పెరిగిందన్నారు. బస్సులు, ఆటోలు, కార్లకు సరసమైన, స్వచ్ఛమైన ఇంధనంతో శక్తిని అందిస్తోంది. 2030 నాటికి ఈ నెట్‌వర్క్ 18వేలకుపైగా స్టేషన్లకు విస్తరిస్తుందన్నారు. గత దశాబ్దంలో పట్టణ గ్యాస్ పంపిణీ నెట్‌వర్క్ అపూర్వమైన విస్తరణను చూసిందని మంత్రి పేర్కొన్నారు. 2014లో కేవలం 55 భౌగోళిక ప్రాంతాలకే పరిమితమైన నెట్‌వర్క్ ఇప్పుడు 307 ప్రాంతాలకు విస్తరించిందని.. ఇది దాదాపు మొత్తం దేశాన్ని కవర్ చేస్తుందన్నారు. జనాభాలో 99 శాతం, భూభాగంలో 96 శాతానికి చేరుకుందన్నారు. ప్రస్తుతం 1.52 కోట్ల గృహాలు పైప్డ్ సహజ వాయువు (%ూచీ+%)తో అనుసంధానమయ్యాయని.. దాంతో వంటశాలలు సురక్షితంగా, శుభ్రంగా ఉంటాయన్నారు. ఈ వ్యవస్థకు గ్యాస్ పైప్‌లైన్ నెట్‌వర్క్ వెన్నెముకలాంటిదని పేర్కొన్నారు. ప్రస్తుతం పైప్‌లైన్‌లు 25,429 కిలోమీటర్ల విస్తరించాయని.. నిర్మాణ పనులు కొనసాగుతున్నందున 2030 నాటికి 33,475 కిలోమీటర్లకు విస్తరిస్తాయని భావిస్తున్నారు. ఈ ఇంటిగ్రేటెడ్ వ్యవస్థ తీరప్రాంతాల నుంచి మారుమూల పట్టణాలకు నిరంతరాయంగా ఇంధన సరఫరా చేయడాన్ని నిర్ధారిస్తుంది. దేశం కూడా గ్రీన్ ఇంధనం వైపు కదులుతోందని కేంద్రమంత్రి పూరీ చెప్పారు. ఇప్పటివరకు 113 కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్లు ప్రారంభమయ్యాయని.. మరో 78 ప్లాంట్లు పైప్‌లైన్‌లో ఉన్నాయన్నారు. గత సంవత్సరం దాదాపు 42,800 టన్నుల సీబీజీని సేకరించారని.. ఈ సంవత్సరం బ్లెండింగ్ లక్ష్యాన్ని ఒకశాతంగా నిర్ణయించారు. దీనిని 2028 నాటికి 5 శాతానికి పెంచనున్నారు. ప్రభుత్వ డేటా ప్రకారం.. జూన్ 2025 నాటికి భారతదేశ మొత్తం స్థాపిత సామర్థ్యం 476 గిగావాట్లకు చేరుకుంది. ఇందులో 240 గిగావాట్లు థర్మల్ విద్యుత్ నుంచి వస్తాయి. ఇది మొత్తం ఉత్పత్తిలో 50.52 శాతం. శిలాజేతర ఇంధన వనరులు 235.7 గిగావాట్లు. మొత్తం సామర్థ్యంలో 49 శాతం దోహదం చేస్తాయి. ఇందులో 226.9 %+ఔ% పునరుత్పాదక శక్తి, 8.8 %+ఔ% అణుశక్తి ఉండగా.. గ్యాస్ ఆధారిత విద్యుత్ మొత్తం సామర్థ్యంలో 20 %+ఔ% దోహదపడుతుంది. గత పదకొండు సంవత్సరాలలో భారతదేశం పునరుత్పాదక ఇంధన రంగంలో గణనీయమైన పురోగతి సాధించింది. %జూూ%26 నిబద్ధతకు అనుగుణంగా 2030 నాటికి శిలాజేతర ఇంధన వనరుల నుంచి 500 %+ఔ% స్థాపిత సామర్థ్యాన్ని సాధించడానికి ఇంధన మంత్రిత్వ శాఖ కృషి చేస్తున్నది.

## బెయిల్ విచారణ 21 సార్లు వాయిదా..!

**అలహాబాద్ హైకోర్టుపై అసంతృప్తి వ్యక్తం చేసిన సుప్రీం..!**

అలహాబాద్ హైకోర్టుపై సుప్రీంకోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. ఓ నిందితుడు దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై విచారణ 21 సార్లు వాయిదా కేసులో సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ ఎన్‌వీ అంజరియా, జస్టిస్ అలోక్ ఆరాధేలతో కూడిన ధర్మాసనం అసంతృప్తి వ్యక్తం చేసింది. వ్యక్తిగత స్వేచ్ఛకు సంబంధించిన కేసులను త్వరగా పరిష్కరించాలని, ఈ విషయాన్ని స్వయంగా పరిశీలించాలని అలహాబాద్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిని సుప్రీంకోర్టు కోర్టు కోరింది. పౌరుల వ్యక్తిగత స్వేచ్ఛకు సంబంధించిన కేసులను విచారించి.. త్వరగా పరిష్కరించాలని తాము పదే పదే చెప్పినట్లుగా ధర్మాసనం పేర్కొంది. ప్రస్తుతం నిందితుడికి బెయిల్ మంజూరు చేయడానికి కోర్టు నిరాకరించినప్పటికీ, రాబోయే విచారణ తేదీ రోజున హైకోర్టు కేసును పరిష్కరించాలని స్పష్టం చేసింది. కుల్‌దీప్ అనే వ్యక్తి బెయిల్ పిటిషన్‌ను సుప్రీంకోర్టు విచారించింది. బెయిల్ పిటిషన్‌పై హైకోర్టులో విచారణ 21 సార్లు వాయిదా పడిందని.. మళ్లీ రెండునెలల తర్వాత విచారణకు వస్తుందని పిటిషన్ పేర్కొన్నారు. సుప్రీంకోర్టు ఇటీవల ఒక నిందితుడికి బెయిల్ మంజూరు చేసిన కేసును 43 సార్లు వాయిదా వేసినట్లు న్యాయవాది ప్రస్తావించగా.. స్వయంగా పరిశీలించాలని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిని తాను వ్యక్తిగతంగా అభ్యర్థించానని సీజేఐ తెలిపారు. 'ఈ కేసులో బెయిల్ మంజూరు చేయడానికి నిరాకరిస్తూ.. కనీసం తదుపరి విచారణ తేదీన హైకోర్టు ఈ విషయంపై బెయిల్ పిటిషన్‌పై తన ఉత్తర్వులను ప్రకటిస్తుందని చెప్పనవసరం లేదు' అని ధర్మాసనం పేర్కొంది. పిటిషన్ అసంతృప్తిగా ఉంటే.. మళ్లీ సుప్రీంకోర్టుకు రావొచ్చని సీజేఐ తెలిపారు. బెయిల్‌పై విచారణను వాయిదా వేసే ధోరణిని సీజేఐ ఇటీవల ఖండించారు. సీబీఐ కేసుల్లో మూడున్నర సంవత్సరాలకుపైగా కస్టడీలో ఉన్న నిందితుడికి బెయిల్ మంజూరు చేసింది. హైకోర్టులో 43 సార్లు బెయిల్ పిటిషన్ వాయిదా పడింది. ఆగస్టు 25న కోర్టు రామ్‌నాథ్ మిశ్రా అలియాస్ రామనాథ్ మిశ్రా విజ్ఞప్తిని అంగీకరించి.. ఇతర కేసులోనూ అవసరం లేకపోతే అతన్ని విడుదల చేయాలని ఆదేశించింది

# వినాయక నిమజ్జనానికి విస్తృత ఏర్పాట్లు..

**చార్మినార్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి,రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సురేందర్ రెడ్డి,లు**



**రాజేంద్రనగర్,ఆగస్టు29(సూర్యరేఖ)** వినాయక నిమజ్జన కార్యక్రమాల్లో భక్తులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని చార్మినార్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి,రాజేంద్రనగర్ సర్కిల్ కమిషనర్ సురేందర్ రెడ్డి,లు తెలిపారు.శుక్రవారం వారు హయత్ నగర్ పోలీస్ స్టేషన్,ల ఇన్స్పెక్టర్ క్యాస్ట్ రెడ్డి,ఇతర అధికారులు రాజేంద్రనగర్ లోని పత్తికొండను సందర్శించారు.ఈ సందర్భంగా ఏర్పాట్లను వారు పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ...వినాయక చవితి నుండి మూడో రోజు కావడంతో వినాయకుల మండపాలు నిమజ్జనానికి వస్తుంటాయి కావున భక్తుల సౌకర్యార్థం అన్ని సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు.పత్తికొండ చెరువు వద్ద ఒక క్రేను ఏర్పాటు చేయడం జరిగిందని ఐదవ రోజు ఇంకొక ట్రైన్ మొత్తం నాలుగు క్రేన్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. చుట్టుప్రక్కల పూర్తిగా లైట్లు వేయడం జరిగిందని భక్తులకు పార్కింగ్ సౌకర్యం కల్పించామన్నారు. మంచినీటి సౌకర్యం జీహెచ్ఎంసి సిబ్బంది పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. 24 గంటలు భక్తుల సౌకర్యం పోలీస్ వారు, ట్రాఫిక్ సిబ్బంది,ఇతర అన్ని శాఖల అధికారులు పనిచేస్తున్నట్లు వెల్లడించారు.ఈ మేరకు గణేష్ ఉత్సవ సమితి సభ్యులు,భక్తులు సంయుక్తంగా పని చేయనున్నామని వివరించారు. ప్రతి సంవత్సరం లాగానే వినాయక చవితి ప్రతిష్ట కార్యక్రమంలో నిర్వహించుకొని భక్తులు తమ తమ సౌకర్యార్థం మూడవరోజు ఐదవ రోజు,ఏడవ రోజు,తొమ్మిదవ రోజు,11వ రోజు ఆరో తేదీ అనంత చతుర్దశి రోజున చివరి రోజుగా నిమజ్జనం చేయవలసి ఉంటుందన్నారు. పౌర్ణమి గ్రహణం ఉంటుంది కాబట్టి హిందూ ధర్మ ప్రకారం అన్ని దేవాలయాలు మూసి ఉంటాయి కావున నిమజ్జనానికి భక్తులు రాకుండా ఉంటే చాలా మంచిదని సూచించారు. ఆరవ తేదీ అనంత చతుర్ధశి వరకే ఉంటాయని ఏడో తేదీ పత్తికొండలో ఎటువంటి సౌకర్యాలు ఉండవని గమనించాలన్నారు.అన్ని శాఖల అధికారులు సమన్వయంతో చవితి వేడుకలను నిర్వహించాలన్నారు.

# గణపయ్య ఆశీస్సులు అందరిపై ఉండాలి





## వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యేటి.ప్రకాష్ గౌడ్..



**రాజేంద్రనగర్,ఆగస్టు29(సూర్యరేఖ)**వినాయక నవరాత్రోవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. రాజేంద్రనగర్ సర్కిల్ బుద్వేల్ బన్సీలాలనగర్‌లో శ్రీనివాస సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహం వద్ద శుక్రవారం ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ గణపతి పూజలో పాల్గొని వినాయకుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.స్వామివారి ఆశీస్సులు, తీర్థప్రసాదాలు తీసుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం లో పాల్గొని భక్తులకు వడ్డించారు. అనంతరం శ్రీనివాస్ సేవా సమితి వ్యవస్థాపకులు పెంద్యాల సాయి మాలిక్ ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ... ప్రతిఒక్కరూ దేవుడి పట్ల విశ్వాసంకలిగి తోటివారికి తమవంతు సహకారం అందించాలని కోరారు. ఐక్యత, భక్తిశ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో వినాయక చవితి వేడుకలను జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజలందరికీ ఆయురారోగ్యాలు,సుఖశాంతులను అందించాలని విఘ్నేశుడిని ఆకాంక్షించారు.

# గ్రామీణ స్థాయి నుంచి క్రీడాకారులను తయారు చేయడమే ప్రభుత్వ లక్ష్యం

**అడ్వెంచర్ క్రీడాకారులకు తగిన ప్రోత్సాహం అందించేలా ప్రభుత్వంతో మాట్లాడతా**

**నేషనల్ స్పోర్ట్స్ డే సెలబ్రేషన్స్ కార్యక్రమంలో మధుయాష్కీ గౌడ్**

**అడ్వెంచర్ క్రీడాకారులకు అవార్డుల ప్రధానం**



**హైదరాబాద్ :** గ్రామీణ స్థాయి నుంచి క్రీడలను, క్రీడాకారులను ప్రోత్సహించే విధంగా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్ గారు పేర్కొన్నారు. మేరా యువ భారత్ ఆధ్వర్యంలో నేషనల్ స్పోర్ట్స్ డే వేడుకలను శుక్రవారం హయత్ నగర్ లోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన మధుయాష్కీ గౌడ్ గారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తూ క్రీడలు, క్రీడాకారులను ప్రోత్సహించేందుకు అధిక నిధులు ఖర్చు పెడుతుందని వివరించారు. గత బి ఆర్ ఎస్ పాలనలో క్రీడలు, క్రీడాకారులను నిర్లక్ష్యానికి గురి చేశారని పేర్కొన్నారు. ఎవరెస్ట్ ఎక్కిన యువకుడు తుకారాంకు గత ప్రభుత్వం ప్రోత్సాహంకం ఇవ్వకుండా అవమానం చేసిందని, అతను ఆత్మహత్యాయత్నాన్ని కూడా ప్రయత్నింంచడం బాధాకరమన్నారు. కానీ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో క్రీడాకారులకు అన్యాయం జరగదు అన్నారు. అడ్వెంచర్ క్రీడాకారులను గుర్తించి ప్రోత్సహించేలా క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి గారితో కలిసి సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్తామని పేర్కొన్నారు. యువతను క్రీడలను వైపు మళ్లించడం ద్వారా .. మత్తు పానీయాలు లాంటి చెడు వ్యసనాలకు దూరం చేయవచ్చునని పేర్కొన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం క్రీడా కేంద్రాల పేర్లు మార్చింది తప్ప నిధులను కేటాయించలేదని పేర్కొన్నారు. పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్షిప్ తో కలిసి గ్రామీణ స్థాయిలో స్పోర్ట్స్ స్టేడియాలు, క్రీడా పరికరాలు కల్పించాల్సిన అవసరం ఉందని, ఈ దిశగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అడ్వెంచర్ క్రీడలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు అవార్డులను ప్రధానం చేసి అభినందించారు. కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ యూత్ ఆఫీసర్ టి. ఐజయ్య, అబ్దుల్లాపూర్మెట్ ఎంపీడీవో శ్రీవాణి, అడ్వెంచర్ క్లబ్ ఆఫ్ తెలంగాణ సెక్రెటరీ రంగారావు, మేరా యువ భారత్ జిల్లా అకౌంట్ ఆఫీసర్ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి ప్రజలకు ఇండ్ల పట్టాలు ఇవ్వాలని డిమాండ్.




**బెల్లంపల్లి,ఆగస్టు29(సూర్య రేఖ)** బెల్లంపల్లి పట్టణ ప్రజలు ఎప్పటినుంచో ఎదురుచూస్తున్న ఇండ్ల యాజమాన్య హక్కుల సమస్యను తక్షణం పరిష్కరించాలని ఎంసీపిఐయూ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ డిమాండ్ చేశారు.పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. "బెల్లంపల్లిలో 1987లో మున్సిపాలిటీ ఆవిర్భవించినప్పటి నుంచి ఇప్పటివరకు 38 ఏళ్లు గడిచినా పరిస్థితి మాత్రం మారలేదన్నారు. ప్రభుత్వాలు మారినా,పాలకులు మారినా బెల్లంపల్లి సమస్యలు అలాగే కొనసాగుతున్నాయని,లక్షల రూపాయలు వెచ్చించి ఇల్లు కట్టుకున్న ప్రజలకు నేడు ఆ ఇండ్లకు విలువ లేకుండా పోయిందన్నారు.బ్యాంకులకు వెళ్లి రుణం కోసం అడిగితే,యాజమాన్య పట్టాలు లేవని ఒక్క పైసా కూడా ఇవ్వకుండా తిరస్కరిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.గత ప్రభుత్వ కాలంలో బీఆర్ఎస్ పాలనలో చాలామంది బ్యాంకులకు డీడీలు కట్టి సంవత్సరాల తరబడి ఎదురుచూస్తున్నారని గుర్తు చేశారు."ప్రజలకు న్యాయం చేయాలంటే జిల్లా ఉన్నతాధికారులు,కలెక్టర్,నియోజకవర్గ ఎమ్మెల్యే గడ్డం వినోద్,తక్షణం జోక్యం చేసుకొని బెల్లంపల్లిలోని ప్రతి ఇంటికి పట్టాలు ఇచ్చి యాజమాన్య హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు.అలాగే,ఈ సమస్యను నిర్లక్ష్యం చేస్తే పార్టీలకతీతంగా బెల్లంపల్లి పట్టణ ప్రజలందరినీ ఒకచోట చేర్చి ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.

## గోదా లక్ష్మి కాంత్ యాదవ్ కు జన్మదిన శుభాకాంక్షలు అన్ను యాదవ్



**నాంపల్లి,ఆగస్టు29(సూర్యరేఖ)** భారతీయ జనతా పార్టీ అనుబంధ కిసాన్ మోర్చ కార్వాన్ నియోజకవర్గం కన్వీనర్ గోదా లక్ష్మి కాంత్ యాదవ్ పుట్టిన రోజు పురస్కరించుకొని కులస్థులు,బంధుమిత్రులు శాలువాలతో సత్కరించి,మిఠాయిలు తినిపించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ..లక్ష్మికాంత్ ఎప్పుడూ సంతోషంగా ఉంటూ ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ,ప్రతి క్షణం నీ చిరునవ్వుల స్నేహన్ని ఆశీస్తున్నామన్నారు. వేడుకల్లో జొన్నకుటి మధసూధన్,అన్ను యాదవ్,బండారి శ్రీధర్ రాధాకిషన్,సంజయ్ గోపాల్ విశాల్,శ్రీకాంత్,వెంకటేష్,పవన్ సింగ్ తదితరులు పాల్గొని సత్కరించారు.

## గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలి..

**విద్యుత్తు ఆర్ఆర్ జోన్ సిజిఎం పాండియానాయక్**






**రాజేంద్రనగర్,ఆగస్టు29(సూర్యరేఖ)** గణేష్ ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో జరుపుకొని నిమజ్జనంలో జాగ్రత్తలు పాటించాలని విద్యుత్తు ఆర్ఆర్ జోన్ సిజిఎం పాండియా నాయక్ అన్నారు. రాజేంద్రనగర్ డివిజన్ పరిధిలోని విఘ్నేశ్వరుడి నిమజ్జన చెరువులైన పత్తికొండను ఎస్ఈ శ్రీరామ్మోహన్,డిఈ రత్నాకర్ రావు,భాస్కర్ రావు, అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ సత్యనారాయణ,లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా సిఈ పాండ్యా నాయక్ మాట్లాడుతూ...గణేష్ నిమజ్జనం సమయంలో మండపాల నిర్వాహకులు విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించినట్లయితే స్థానిక విద్యుత్ శాఖ అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకునే విధంగా ఏర్పాట్లు చేస్తారన్నారు.ఈ కార్యక్రమంలో ఏఈ దుర్గాప్రసాద్,లైన్ మాన్ బుచ్చయ్య,తదితరులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లిలో రోడ్డు వెడల్పు చిన్న వ్యాపారులకు ప్రత్యామ్నాయం కల్పించాలి

**ఐక్యవేదిక డిమాండ్**


**బెల్లంపల్లి,ఆగస్టు29(సూర్యరేఖ)** బెల్లంపల్లి పట్టణంలో 100 అడుగుల రహదారి శంకుస్థాపన జరిగింది.ఈ కార్యక్రమాన్ని రైతు,కార్మిక సంఘాల ఐక్యవేదిక స్వాగతించినప్పటికీ,చిన్న వ్యాపారులు ఉపాధి కోల్పోకుండా వారికి సరైన ప్రత్యామ్నాయం కల్పించాలని డిమాండ్ చేసింది.గతంలో రోడ్డు విస్తరణ కారణంగా అనేక మంది చిన్న వ్యాపారులు తమ జీవనోపాధి కోల్పోయారని అప్పట్లో ఇచ్చిన హామీలు నెరవేరలేదని నాయకులు గుర్తుచేశారు.తాజాగా సింగరేణి ఏరియా ఆసుపత్రి నుండి కొత్త బస్టాండ్ వరకు రోడ్డు వెడల్పు చేపట్టడంతో మళ్లీ అదే సమస్య ఎదురవుతోందని,ప్రభుత్వం ముందుగా ఉపాధి భరోసా కల్పించి తర్వాతే పనులు చేయాలని ఐక్యవేదిక అభిప్రాయపడింది.సింగరేణి యాజమాన్యానికి చెందిన 165 వ్యాపార సముదాయాలను 2018లో రెవెన్యూ శాఖకు అప్పగించినప్పటికీ,2019లో మున్సిపల్ కౌన్సిల్ తీర్మానం చేసిన తర్వాత కూడా ఇప్పటివరకు పురపాలక సంఘానికి అప్పగించలేదని తెలిపారు. ఇటీవల మున్సిపల్ కమిషనర్ జారీ చేసిన నోటీసులో షాపులు తమ పేర్లపై నమోదు చేసుకున్నారని పేర్కొనడం.ఆధారాలు చూపకపోతే




స్వాధీనం చేసుకుంటామని హెచ్చరించడం సరికాదని నాయకులు విమర్శించారు.165 షాపులను తక్షణమే మున్సిపాలిటీ స్వాధీనం చేసుకొని 1o1 విధానంలో పునర్నిర్మిస్తే మున్సిపల్ ఆదాయం పెరగడమే కాకుండా కొత్తగా వ్యాపారాలు ప్రారంభించుకునే అవకాశం కలుగుతుందని సూచించారు.అలాగే పాత సివిస్సి స్థలం,పాత ఏరియా ఆసుపత్రి,పోచమ్మగుడి నుండి అశోక్‌నగర్ వరకు,శిశుమందిర్ రహదారి, బెల్లంపల్లి బస్తీ రహదారి,సింగరేణి గ్యారేజ్ నుండి ఏఎంసీ వరకు ఉన్న నిరుపయోగ భూములను వ్యాపార సముదాయాలుగా అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు.అభివృద్ధి అంటే ప్రజల ఉపాధిని లాగేయడం కాదని,వారి జీవన ప్రమాణాలు పెంపొందించేలా పరిశ్రమలను అభివృద్ధి చేయాలని, ఉపాధి అవకాశాలు కల్పించాలని ఐక్యవేదిక నాయకులు ప్రభుత్వాన్ని కోరారు.ఈ సమావేశంలో టిడిపి పట్టణ కార్యదర్శి టి.మణిరాంసింగ్,సిపిఐ ఎం-ఎల్ రాష్ట్ర నాయకులు ఎం.డి.చాంద్ పాషా, ఎస్‌జికెఎస్ రాష్ట్ర నాయకులు అంబాల మహేందర్, ఏఐకెకెఎస్ రాష్ట్ర నాయకులు గోగర్ల శంకర్,దుగుట తిరుపతి,రాజ్‌కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## మణికొండ మున్సిపాలిటీలో సమస్యలను పరిష్కరించాలని బీఆర్ఎస్ పార్టీ మణికొండ మునిసిపాలిటీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ

**మణికొండ,ఆగస్టు29(సూర్యరేఖ)** మణికొండ మున్సిపాలిటీ పరిధిలో రహదారుల సమస్యలకు పరిష్కారం చూపాలని భారత రాష్ట్ర సమితి పార్టీ మణికొండ మునిసిపాలిటీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ అన్నారు.శుక్రవారం గుంతలమయంగా మారడంతో పార్టీ నాయకులతో కలిసి పర్యటించి సమస్యలను తెలుసుకున్నారు.ప్రజాభిప్రాయ సేకరణలో అనేక సమస్యలను వారు గుర్తించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...అన్ని రహదారులు గుంతలమయంగా మారడం వినాయక చవితి సందర్భంగా మరమ్మత్తులు చేపట్టడం అవి కాస్తా ఈ మధ్య కురిసిన వర్షాలకు దెబ్బతినడం మున్సిపల్ అధికారుల పర్యవేక్షణ ఫలితం కాగా,అధికారుల నిర్లక్ష ధోరణికి పరాకాష్ట గా,ప్రజా సొమ్ము దుర్వినియోగం పరచడమేనని వివరించారు.చింతచెట్టు మొదలుకొని నెక్నాంపూర్ రహదారి గుండా మణికొండ అల్కాపూర్ టౌన్ షిప్ పరిసర ప్రాంతాలలో భారత రాష్ట్ర సమితి మణికొండ స్థానిక నాయకులు ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టారు.ఈ సందర్భంగా ఎక్కడబడితే అక్కడ కుప్పి తొట్టి మాదిరి కేబుల్ వైర్ లు పడి ఉండడం,గుంతలమయమైన రహదారిలో ఏ సమయంలో ఏం జరుగుతుందోనని ద్విచక్ర వాహనదారులు భయభ్రాంతులతో వాహనాలు నడిపిస్తున్నారని,కావున మున్సిపల్ అధికారుల



పర్యవేక్షణ నిమిత్తం వెంటనే నిద్రవస్థ నుండి మేలుకొని ప్రజా సంక్షేమ కోరి రహదారులు బాగు పరచాలని,చెత్తగా మారిన స్థలాలను శుద్ధి పరచాలని డిమాండ్ చేశారు.నెక్నాంపూర్ సరస్సు వినాయక నిమజ్జనం కోసం మున్సిపల్ సిబ్బంది చేపట్టిన పనులను పరిశీలించారు.గత పాలకుల వైఫల్యం కారణంగా ఎంతో భక్తి శ్రద్ధలతో నవరాత్రులు గణనాథుని పూజించుకొని ఆ గణనాథుని నెక్నంపూర్ చిన్న చెరువుకు సంబంధించిన మురికినీటి సరస్సులో నిమజ్జనం



చేయడం దురదృష్టకరమని,అందుకు పూర్తి బాధ్యతగా రెండు జాతీయ పార్టీలు జత కూడి ఐదు సంవత్సరాలు అధికారంలో ఉండి అత్యంత పవిత్రమైన గణనాథునికి ఒక మంచినీటి కొలను నిర్మించక పోవడం దురదృష్టకరమన్నారు.ఇందుకు గత పాలక మండలి సభ్యులు,మున్సిపల్ అధికారుల నిర్లక్ష ధోరణి కారణం కాగా ,మంచినీటి సరస్సు కాస్తా వీరి అశ్రద్ధతో మురికి నీటి సరస్సుగా మారిందని తమ బాధను వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సీతారాం ధూళిపాళ కుంభగల్ల ధనరాజ్,గుట్టమీది నరేందర్, ఉపేంద్రనాథ్ రెడ్డి,అందే లక్ష్మణ్ రావు,సంగం శ్రీకాంత్,ఏర్పుల శ్రీకాంత్,యాలాల కిరణ్ మాల్యాద్రి నాయుడు,రాజేంద్ర ప్రసాద్,భాను చందర్,ఆరీఫ్ మహమ్మద్,సుమనళిని బాబు రావు,దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఐఆర్డీపీఆర్ లో ప్రత్యేక కార్యక్రమం..

**రాజేంద్రనగర్,ఆగస్టు29(సూర్యరేఖ)** నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ పంచాయతీ రాజ్ కింద ఒక ప్రత్యేక కేంద్రం అయిన సెంటర్ ఫర్ ఇంటర్నల్ ఆడిట్ ఇన్ రూరల్ డెవలప్‌మెంట్ "సామర్థ్య నిర్మాణ కార్యకలాపాల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో కార్యక్రమాలు,పథకాల అమలులో సామర్థ్యం జవాబుదారీతనాన్ని నిర్ధారించడం" అనే దార్శనికతతో స్థాపించారు.గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖలోని చీఫ్ కంట్రోలర్ ఆఫ్ అకౌంట్స్ కార్యాలయం ఇంటర్నల్ ఆడిట్ వింగ్ కోసం నోడల్ సెంటర్‌గా,కార్యక్రమాలలో అంతర్గత ఆడిట్ ప్రక్రియలను బలోపేతం చేయడం,పంచాయతీ రాజ్ సంస్థలలో ఉన్న ఆడిట్ వ్యవస్థలపై పరిశోధన నిర్వహించడంలో కీలక పాత్ర పోషిస్తుంది.ఒక ముఖ్యమైన ముందడుగులో న్యూఢిల్లీలోని సీఅండ్ఏజీ కార్యాలయంలో భారతదేశ కంప్ట్రోలర్,ఆడిటర్ జనరల్ కింద అంతర్జాతీయ శిక్షణా కేంద్రం అయిన ఇంటర్నేషనల్ సెంటర్ ఫర్ ఆడిట్ ఆఫ్ లోకల్ గవర్నెన్స్ తో ఒక అవగాహన ఒప్పందం చేసుకున్నారు.ఈ వ్యూహాత్మక సహకారం అట్టడుగు స్థాయిలో, ముఖ్యంగా స్థానిక స్వపరిపాలన సందర్భంలో ఆడిట్ సామర్థ్యాలను పాలనా విధానాలను పెంపొందించడంలో ఒక ముఖ్యమైన ముందడుగును సూచిస్తుంది.జ్ఞాన భాగస్వామ్యం సామర్థ్య నిర్మాణం,ఉమ్మడి పరిశోధన ప్రాజెక్టులు పరస్పరం అంగీకరించిన కార్యక్రమాల కోసం అధ్యాపకుల మార్పిడి,స్థానిక స్వపరిపాలనపై సహకార శిక్షణా కోర్సులు జాతీయ,అంతర్జాతీయ వర్క్‌షాప్‌లు/రైట్‌షాప్‌లు రైట్‌షాప్ అవుట్‌పుట్‌ల ఆధారంగా కమ్యూనిటీ ఆడిటర్ల కోసం శిక్షణ మాడ్యూల్స్,మాడ్యులర్ ప్రోగ్రామ్‌ల అభివృద్ధి, ప్రపంచ ప్రమాణాలకు




అనుగుణంగా ఆడిట్ రిపోర్ట్ టెంప్లేట్‌ల ప్రామాణీకరణ,ఈ అవగాహన ఒప్పందంపై భారత కంప్ట్రోలర్, ఆడిటర్ జనరల్ సమక్షంలో ఎన్ఐఆర్డీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ జి.నరేంద్ర కుమార్,డైరెక్టర్ జనరల్ హెచ్.కె ధర్మదర్శి అధికారికంగా సంతకం చేశారు.ఈ భాగస్వామ్యం బలమైన అంతర్గత ఆడిట్ వ్యవస్థలు,అట్టడుగు స్థాయిలో మెరుగైన పాలన ప్రపంచవ్యాప్తంగా సమలేఖనం చేయబడిన ఆడిటింగ్ పద్ధతులకు మార్గం సుగమం చేయడానికి సిద్ధంగా ఉంది. గ్రామీణాభివృద్ధి కార్యక్రమాల పారదర్శకత జవాబుదారీతనానికి గణనీయంగా దోహదపడుతుంది.

## సిమెంట్ కంపెనీ కార్మిక సంఘ ఎన్నికల్లో సత్యపాల్‌రావు ఘన విజయం..

**కార్మిక హక్కుల కోసం కృషి..**

**బెల్లంపల్లి,ఆగస్టు29 (సూర్యరేఖ)** మంచిర్యాల జిల్లా కాసిపేట మండలం దేవాపూర్ లోని ఓరియంటల్ సిమెంట్ కంపెనీ కార్మిక సంఘ ఎన్నికల్లో సత్యపాల్‌రావు ఘన విజయం సాధించారు.ప్రతిపక్ష అభ్యర్థి పుమ్మరి విక్రమ్‌రావుపై 33 ఓట్ల మెజార్టీతో గెలుపొందిన సత్యపాల్‌రావు, కార్మికుల విశ్వాసాన్ని గెలుచుకున్నారు. విజయం అనంతరం సత్యపాల్ రావు మాట్లాడుతూ...కార్మికుల




సంక్షేమం, సమస్యల పరిష్కారం,వేతనాలు,వైద్య సౌకర్యాలు, ఇతర హక్కుల సాధన కోసం నిరంతరం పోరాడతానని స్పష్టం చేశారు.తనపై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలుపుతూ ఎన్నికలలో తనను గెలిపించిన ప్రతి కార్మికుడు,మద్దతు తెలిపిన ప్రజా ప్రతినిధులు, స్థానికులు, సంఘ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.అలాగే గతంలో నెరవేరని సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్తానని హామీ ఇచ్చారు.ఈ విజయంతో సిమెంట్ కంపెనీ కార్మికుల్లో ఉత్సాహం నెలకొంది.

## ముందస్తు చర్యలలో ప్రభుత్వం విఫలం..

**సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ**



**కామారెడ్డి,ఆగస్టు29(సూర్యరేఖ)** రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకోవడంలో పూర్తిగా విఫలమైందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ ఆరోపించారు.శుక్రవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో వరద బాధిత ప్రాంతాలను పరిశీలించారు. రాష్ట్రకార్యదర్శి వెంట సిపిఎం పార్టీ రాష్ట్ర నాయకులు డీజే నరసింహారావు,ఆర్.వెంకట్ రాములు,శోభనాయక్,లో పర్యటించారు.ఇంటింటికి తిరిగి బాధిత కుటుంబాలతో మాట్లాడారు. అనంతరం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ మాట్లాడుతూ... కామారెడ్డి పట్టణంలో వరదను అంచనా వేయడంలో అధికారులు విఫలమయ్యారని విమర్శించారు. ముందస్తుగా ప్రజలను అప్రమత్తం చేసుంటే ఇంత పెద్ద ఎత్తున నష్టం జరిగేది ఉండేది కాదని అన్నారు. వరదల వల్ల బిఆర్ నగర్ హౌసింగ్ బోర్డ్ కాలనీ,జిఆర్ కాలనీ కౌండిన్యనగర్ లో జాన్ వెస్లీ ఇంటింటా తిరిగి ప్రజలతో మాట్లాడారు.కామారెడ్డి నియోజకవర్గంలో దెబ్బతిన్న పంట పొలాలను రోడ్లను వెంటనే కేంద్ర ప్రభుత్వం స్పందించి కేంద్ర బృందాన్ని పంపించి జరిగిన నష్టాన్ని అంచనా వేసి పరిహారం చెల్లించాలని కామారెడ్డి జిల్లాకు 2000 కోట్లు ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. కామారెడ్డి శాసనసభ్యులు కూడా దీనిపై కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్,జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకట్ గౌడ్, కొత్త నరసింహులు,మాజీ కౌన్సిలర్ రేణుక అరుణ్, మోహన్, శ్రీను సత్యం,రాహుల్,నితిన్,తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఆదరణ కరువైన అడవి పండ్లు పుస్తకావిష్కరణ..

**డాక్టర్ ఎం.పద్మయ్య**



**రాజేంద్రనగర్,ఆగస్టు29(సూర్యరేఖ)** ఆధరణ కరువైన అడవి పండ్లు, పోషక,ఆయుర్వేద నిధులు ...అనే పుస్తకాన్ని ఈ నెల 30న మధ్యాహ్నం మూడు గంటలకు రాజేంద్రనగర్ ఉద్యాన కళాశాల సెమినార్ హాల్ లో ఆవిష్కరించనున్నట్లు గ్రంధ కర్త ప్రముఖ శాస్త్రవేత్త డాక్టర్ ఎం.పద్మయ్య ఓ ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమంలో విశ్రాంత ఐఎఫ్ఎస్ అధికారి సి.అచలేం దర్ రెడ్డి,చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ ప్రియాంక వర్గీస్,ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ డాక్టర్ దండ రాజిరెడ్డి,మాజీ వైస్ చాన్సలర్ డాక్టర్ నీరజ ప్రభాకర్,నాబార్డు విశ్రాంత సీజీఎం పి.మోహనయ్యతో పాటు పలువురు ప్రముఖులు హాజరౌతారన్నారు. అడవిలో లభించే అనేక రకాల పండ్లు,వాటి పోషక విలువల గురించి ఈ పుస్తకులో రాయడం జరిగిందన్నారు.

సూర్య


# బెల్లంపల్లి హనుమాన్ బస్తీ 33వ వార్డులో కుంకుమ పూజ





**బెల్లంపల్లి,ఆగస్టు29(సూర్యరేఖ)** బెల్లంపల్లి పట్టణంలోని హనుమాన్ బస్తీ 33వ వార్డులో మహిళలు భక్తిశ్రద్ధలతో కుంకుమ పూజను ఘనంగా నిర్వహించారు. సాంప్రదాయ ఆచార వ్యవహారాల నడుమ వెలుగులు నింపిన ఈ వేడుకలో జటాయు కాస్మెటిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ మమతా యాదవ్ ప్రత్యేకంగా పాల్గొని స్థానిక మహిళలతో సమిష్టిగా పూజలు చేసి ఆధ్యాత్మిక ఆనందాన్ని పంచుకున్నారు. పెద్ద సంఖ్యలో మహిళలు శోభాయమానమైన వస్త్రధారణలో పాల్గొని భక్తి భావంతో వ్రతాలు ఆచరించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పసుపు, కుంకుమ,పూలతో అలంకరించిన పూజా మండపం, దీపాల కాంతులతో కళకళలాడింది. పల్లకీలా అలంకరించిన వేదికలో ప్రతి ఒక్కరూ సమిష్టిగా నైవేద్యాలు సమర్పించి భక్తిరసభరిత వాతావరణం నెలకొల్పారు. మహిళల ఐక్యతకు ప్రతీకగా నిలిచిన ఈ పూజలో పరస్పర సహకారం స్నేహభావం స్పష్టంగా కనిపించింది. ఈ సందర్భంగా మమతా యాదవ్ మాట్లాడుతూ... మహిళల ఆధ్యాత్మికత, శక్తి,ఐక్యత సమాజ నిర్మాణానికి పునాది అని పేర్కొన్నారు. మన సంప్రదాయాలు,ఆచారాలు మన సంస్కృతి వైభవాన్ని తెలియజేస్తాయని,భవిష్యత్ తరాలకు ఇవి ఆచరణలో చూపించడమే తమ బాధ్యత అని ఆమె అభిప్రాయపడ్డారు. స్థానిక మహిళలు మమతా యాదవ్ ను సత్కరించి వారి ఆధ్యాత్మిక నిబద్ధత,సామాజిక స్పృహను ప్రశంసించారు. కార్యక్రమంలో మహిళలు ఇలాంటి వేడుకలు తరచూ జరగాలని,వాటితో సమాజంలో ఐక్యత పెరుగుతుందని ఆకాంక్షించారు. భక్తి,శ్రద్ధల నడుమ నిర్వహించిన ఈ కుంకుమ పూజా వేడుక బెల్లంపల్లి పట్టణంలో ఆధ్యాత్మిక పర్వదినంలా మారింది.

# చిల్కానగర్ ఉప్పల్ ప్రధాన రహదారి కల్వర్టు పనులు పూర్తి..

**కార్పొరేటర్ బన్నాల గీతప్రవీణ్**
**పది రోజుల అనంతరం పూర్తిస్థాయిలో**
**రాకపోకలకు అనుమతి..**




**ఉప్పల్,ఆగస్టు29(సూర్యరేఖ)** చిల్కానగర్-ఉప్పల్ ప్రధాన రహదారి బాక్స్ కల్వర్టు పనులను చిలుకానగర్ డివిజన్ కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతప్రవీణ్ ముదిరాజ్ శుక్రవారం అధికారులతో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... చిల్కానగర్-ఉప్పల్ ప్రధాన రహదారి బాక్స్ కల్వర్టు పనులను సుమారు రూ. 17 లక్షల వ్యయంతో నిర్మించడం జరిగిందని బీరప్పగడ్డ కాలనీలలో నుండి వచ్చే వర్షపు నీరు ఇరిగేషన్ నాలాలో వెళ్లేందుకు శాశ్వత పరిష్కార దిశగా ఈ కల్వర్టు ఏర్పాటు చేయడం జరిగిందని, సుమారు నెలరోజుల నుంచి కల్వర్టు పనులు జరుగుతున్నాయని వర్షం భావం వల్ల తరచుగా వర్షం పడడం కొంచెం ఆలస్యమైనందున ప్రజలకు అసౌకర్యం కలిగినందుకు చింతిస్తున్నట్లు పేర్కొన్నారు. పది రోజుల క్యూరింగ్ లో భాగంగా వారం రోజుల వరకు క్యూరింగ్ చేసిన అనంతరం టూవీలర్లకు కల్వర్టు ఓపెన్ చేసి వెసులుబాటు కల్పించమని తదుపరి మూడు రోజుల తర్వాత మొత్తం కల్వర్టుని ఓపెన్ చేయాల్సిందిగా ఏ. ఈ. రాధికకు కార్పొరేటర్ గీతాప్రవీణ్ ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏ.ఈ.రాధిక వర్క్ఇన్స్పెక్టర్ కేదార్,శ్రీనగర్ కాలనీ అధ్యక్షులు, కాలనీసభ్యులు పాల్గొన్నారు.

# చిత్తారమ్మ దేవాలయంలో గణనాథుడికి ప్రత్యేక పూజలు




**రామాయంపేట,ఆగస్టు29(సూర్యరేఖ)** రామాయంపేట పట్టణంలోని చిత్తారమ్మ దేవాలయంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. భక్తి శ్రద్ధల మధ్య వినాయక పూజా కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మర్కు బాలరాజు దంపతులు తమ కుటుంబ తరపున వినాయక విగ్రహాన్ని ఆలయానికి అందజేశారు. అనంతరం పురోహితుల ఆధ్వర్యంలో వేదమంత్రోచ్చారణల నడుమ ప్రత్యేక పూజలు హోమాలు నిర్వహించబడ్డాయి. ఆలయంలో ఘనంగా జరిగిన ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై గణపతి బప్పా మోరియా అంటూ నినాదాలు చేశారు. ప్రతిష్ఠ అనంతరం వినాయకునికి అర్చనలు, అష్టోత్తర శతనామ పూజలు, హారతులు నిర్వహించగా, తీర్థప్రసాదాలను భక్తులకు పంపిణీ చేశారు. ఆలయ ప్రాంగణం భక్తుల సందడి, మంగళవాయిద్యాలతో కేరింతలు కొట్టింది. ఈ సందర్భంగా మర్కు బాలరాజు సగర దంపతులు మాట్లాడుతూ... "గణపతి బాప్పా ఆరాధనతో అన్ని విఘ్నాలు తొలగిపోతాయి. కుటుంబానికి, సమాజానికి శాంతి,ఐశ్వర్యం కలుగుతుందని విశ్వసిస్తున్నాం"అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సగర సంఘం సభ్యులు,పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి పట్టణం 2వ వార్డులో శారదా డిపిన్ సెంటర్ ఘనంగా ప్రారంభం..



**బెల్లంపల్లి,ఆగస్టు29(సూర్యరేఖ)** బెల్లంపల్లి పట్టణం 2వ వార్డులో శారదా డిపిన్ సెంటర్ ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే వినోద్ హాజరై ప్రారంభోత్సవ కర్తవ్యాలను నిర్వహించారు. స్థానికులు,వ్యాపార వర్గాలు,నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై వేడుకను విజయవంతం చేశారు. ప్రారంభోత్సవ సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ...పట్టణ ప్రజల సమస్యలను పరిష్కరించడం,అభివృద్ధి పనులను వేగవంతం చేయడం తన ప్రధాన ధ్యేయమని తెలిపారు. ప్రతి వర్గం ప్రజలకు అండగా నిలిచి బెల్లంపల్లిని అభివృద్ధి దిశగా తీసుకువెళ్లేందుకు నిరంతరం శ్రమిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రజలు ఎమ్మెల్యే వినోద్ నాయకత్వాన్ని విశేషంగా కొనియాడారు. ప్రజా సమస్యలను సమయానుసారం పరిష్కరించడం, అభివృద్ధి పథకాలను అందించడంలో ఆయన చూపుతున్న కృషి అభినందనీయమని అభిప్రాయపడ్డారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నాతరి స్వామి పాల్గొని సభకు విశిష్టత చేకూర్చారు. ఈ కార్యక్రమాన్ని పిల్లి ఆనంద్ శారద ప్రత్యేకంగా నిర్వహించగా,పెద్ద ఎత్తున ప్రజలు హాజరై విజయవంతం చేశారు.

## నేడు వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఎన్నారై/ఎన్నారై ప్రాయోజిత కోటా,వర్సిటీ -వెస్టర్న్ సిడ్నీ యూనివర్సిటీల డ్యూయల్ డిగ్రీ కోర్సులకి వాక్ ఇన్ కౌన్సిలింగ్..



**రాజేంద్రనగర్,ఆగస్టు29 (సూర్యరేఖ)** ఈనెల 30వ తేదీ ఉదయం 10 గంటలకు ఎన్నారై/ఎన్నారై ప్రాయోజిత కోటా బిఎస్సి (ఆనర్స్) అగ్రికల్చర్ బిఎస్సి (ఆనర్స్) కమ్యూనిటీ సైన్స్,బీటెక్ (ఫుడ్ టెక్నాలజీ) బీటెక్ (అగ్రికల్చరల్ ఇంజనీరింగ్) కోర్సులలో సీట్ల భర్తీకి వాక్ ఇన్ కౌన్సిలింగ్ నిర్వహించనున్నట్లు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ జి.ఇ.సి.హెచ్.విద్యాసాగర్ ప్రకటించారు. అదే రోజు అనగా 30వ తేదీ మధ్యాహ్నం రెండు గంటలకు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం మరియు వెస్టర్న్ సిడ్నీ యూనివర్సిటీలు సంయుక్తంగా అందిస్తున్న డ్యూయల్ డిగ్రీ కోర్సు బిఎస్సి(ఆనర్స్)అగ్రికల్చర్ కోర్సులో ప్రవేశాల కోసం వాక్ ఇన్ కౌన్సిలింగ్ జరగనుందని రిజిస్ట్రార్ తెలిపారు. రాజేంద్రనగర్ లోని విశ్వవిద్యాలయం పరీక్షల నియంత్రణ విభాగంలో ఈ రెండు కౌన్సెలింగ్ లు నిర్వహించనున్నట్లు డాక్టర్ జి.ఇ.సి.హెచ్. విద్యాసాగర్ వివరించారు. ఆసక్తిగల అభ్యర్థులు అన్ని ఒరిజినల్ ధృవపత్రాలు మరియు వెబ్ సైట్ లో సూచించిన రుసుమును తీసుకొని కౌన్సిలింగ్ కు హాజరుకావాలని ఆయన సూచించారు. పూర్తి వివరాల కొరకు విశ్వవిద్యాలయ వెబ్ సైట్ ను సందర్శించగలరని రిజిస్ట్రార్ డాక్టర్.జి.ఇ.సి.హెచ్.విద్యాసాగర్ తెలిపారు.

## బెల్లంపల్లి యువ సంఘటన హైస్కూల్లో ఎల్లోడే ఘనంగా నిర్వహణ..



**బెల్లంపల్లి,ఆగస్టు29 (సూర్యరేఖ)** బెల్లంపల్లి యువ సంఘటన హైస్కూల్లో ఎల్లోడే వేడుకలు ఉత్సాహభరితంగా జరిగాయి. పసుపు రంగు వేషధారణలో విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొని పాఠశాలలో ఆనందోత్సాహాలు నింపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పసుపు రంగు ప్రాముఖ్యత, అది ఇచ్చే ఉత్సాహం ఆనందం, సానుకూల భావాల గురించి ఉపాధ్యాయులు వివరించారు. ప్రధానోపాధ్యాయులు (హెచ్ఎం)తో పాటు అన్ని ఉపాధ్యాయులు కార్యక్రమంలో భాగస్వామ్యమై విద్యార్థులను ప్రోత్సహించారు. విద్యార్థుల ప్రతిభను వెలికితీసేందుకు వారిలో సృజనాత్మకతను పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయుక్తమని ఉపాధ్యాయులు అభిప్రాయపడ్డారు. యువ సంఘటన స్కూల్ ఎల్లప్పుడూ విద్యార్థులకు ఉత్తమ విద్యతో పాటు సాంస్కృతిక, సామాజిక విలువలను కూడా బోధిస్తూ వారిని సమాజానికి ఉపయోగపడే పౌరులుగా తీర్చిదిద్దడంలో ముందంజలో ఉందని స్థానికులు ప్రశంసించారు. విద్యార్థులను ప్రేమతో చూసుకుంటూ,వారిలోని ప్రతిభను వెలికితీసి ఉన్నత స్థాయికి తీసుకువెళున్నారని తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

# వరద బాధితులకు బియ్యం,నగదు పంపిణీ





**ఆర్ వెంకటాపూర్ గ్రామస్తులను ఆదుకున్న సంఘ సేవకుడు రాజిరెడ్డి**

**రామాయంపేట,ఆగస్టు29(సూర్యరేఖ)**గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు నీట మునిగిన కుటుంబాలను ఆదుకునేందుకు ప్రముఖ సంఘ సేవకుడు వెంకుగారి రాజిరెడ్డి ముందు కొచ్చారు.మండల పరిధిలోని ఆర్ వెంకటాపూర్ గ్రామంలో పోసాని కుంట తెగిపోవడంతో ఇళ్లలోకి చేరిన నీటి వల్ల,నిత్యవసర వస్తువులు బియ్యం తడిసిపోయి తీవ్ర ఇబ్బందులు పడ్డ బాధితులకు ఆయన తరపున శుక్రవారం తన వంతు సాయంగా బియ్యం,నగదును పంపిణీ చేశారు. హైదరాబాద్‌లో నివాసముంటున్న ఆర్ వెంకటాపూర్ గ్రామ వాసి వెంకుగారి రాజిరెడ్డి, తన గ్రామంలో వరద బాధితులు పడుతున్న కష్టాల గురించి తెలుసుకుని స్పందించారు.ఒక్కో కుటుంబానికి 25 కిలోల బియ్యం, రూ.1,000 నగదును అందజేశారు. ఆయన వ్యక్తిగతంగా హాజరు కాలేకపోవడంతో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ (ఐజేయు)నాయకుల చేతుల మీదుగా ఈ పంపిణీ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి.జి. శ్రీనివాస శర్మ మాట్లాడుతూ... విపత్కర పరిస్థితుల్లో బాధితులకు సాయం చేసిన రాజిరెడ్డిని అభినందించారు. సమాజ సేవనే పరమావధిగా భావిస్తూ బడుగు బలహీనవర్గాలకు ఆయన అందిస్తున్న సాయం ఎంతో గొప్పదని కొనియాడారు. టీయూడబ్ల్యూజే రామాయంపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బసన్నపల్లి మల్లేశం మాట్లాడుతూ... వెంకటాపూర్ ప్రజల సమస్యలను పత్రికల ద్వారా వెలుగులోకి తీసుకొచ్చామని ఇలాంటి విపత్తు సమయాల్లో రాజిరెడ్డి వంటి సేవాదృక్పథం ఉన్న వ్యక్తుల సాయం అవసరమని తెలిపారు. వరదలతో ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు వరద బాధ్యత సహాయం కింద వెంటనే బియ్యం, నిత్యావసరాలు పంపిణీ చేయాలని జిల్లా అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే జిల్లా కోశాధికారి వూడెం దేవరాజ్, రామాయంపేట మాజీ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మద్దెల సత్యనారాయణ,ప్రధాన కార్యదర్శి పటేరి రాము, జర్నలిస్టులు బల్ల యాదగిరి,రామ్చంద్రరెడ్డి,సర్దార్ సింగ్ సురేష్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# సర్వేను అడ్డుకున్న భూ,నిర్వాసితులు






**నారాయణపేట,ఆగస్టు29(సూర్యరేఖ)** నారాయణపేట-కొడంగల్ ఎత్తి పోతల పథకంలో భాగంగా శుక్రవారం నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలం,కాన్ కుర్తి గ్రామం వద్ద రిజర్వాయర్ నిర్మాణానికి సర్వేకు వచ్చిన అధికారులను భూనిర్వాసితులు అడ్డుకున్నారు. తెల్లవారుజామున సర్వేకు రావడం ఏంటని బలవంతపు భూసేకరణ నిలిపి వేయాలని లేదంటే పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంటామని క్రిమిసం హారక మందు డబ్బుతో నిరసన తెలిపారు.న్యాయమైన పరిహారం ప్రకటించే వరకు భూ,సేకరణ నిలిపి వేయాలని కలెక్టర్ వచ్చి స్పష్టమైన హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతుల ప్రాజెక్టుకు వ్యతిరేకం కాదని ఎకరాకు 30 నుంచి 40 లక్షల పరిహారం,ఇంట్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని కోరారు.

# హరివరాసనం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పదవ తరగతిలో ఉన్నత మార్కులు సాధించిన విద్యార్థులకు చేయూత





**ఉప్పల్,ఆగస్టు29(సూర్యరేఖ)**హరి వరాసనం చారిటబుల్ ట్రస్ట్ రామంతపూర్ ఆధ్వర్యంలో 2024-2025 సంవత్సరంలో పదవ తరగతిలో ఉన్నత మార్కులు సాధించిన విద్యార్థులకు రివార్డులను,నగదు పురస్కార చెక్కులను అందజేశారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రామంతపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు హాజరయ్యారు.రామంతపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతిలో ఉన్నత మార్కులు సాధించిన ఎం.సంజనకు రూ.5వేలు, సి.సంజనకు రూ.3వేల చెక్కులను బుర్ర మహేందర్ తరపున కార్పోరేటర్ అందజేశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ...ట్రస్టు ఎదుగుదలకు సేవా కార్యక్రమాలకు తన వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ట్రస్టు రీజనల్ డైరెక్టర్ కె.పి.శాంతా ట్రస్టీ బుర్ర మహేందర్ ఉపాధ్యక్షులు బుర్ర నరసింహ, జాయింట్ సెక్రెటరీ ఎస్.రాజ్యలక్ష్మి కోశాధికారి ఎం. రాజమ్మ కార్యవర్గ సభ్యులు ఎంఎస్.భాస్కరచారి,కే. మురళీమోహన్ బి.రాఘవేందర్ పి.మాధవి, అనురాధ జ్యోతిరావు పూలే కార్యదర్శి ఏ.అనిల్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

# నిజాంపేటలో సుమారు వెయ్యి ఎకరాల పంట నష్టం

**మండల వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి**



**నిజాంపేట,ఆగస్టు29(సూర్యరేఖ)** మండలంలో గత నాలుగు రోజుల నుండి కురిసిన భారీ వర్షాలకు సుమారు వెయ్యి ఎకరాల పంట నష్టం వాటిల్లిందని మండల వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి అన్నారు.ఈ మేరకు శుక్రవారం బచ్చురాజ్‌పల్లి నందిగామ రజాక్‌పల్లి జెడ్ చెరువు తండా గ్రామాల్లోని నీట మునిగిన,ఇసుక మేటలు వేసిన పొలాలను పరిశీలించారు.పంట నష్టపోయిన రైతుల వివరాల నివేదికను పై అధికారులకు పంపిస్తామన్నారు.ప్రభుత్వం నుంచి నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటున్నామని రైతులు అధైర్యపడాల్సిన అవసరం లేదన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారులు మౌనిక రమ్య శ్రీలత,రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## మహాగణనాథుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్,ఆగస్టు29 (సూర్యరేఖ)**ఉప్పల్ మండేమార్కెట్‌లో బూత్కూరి అర్జున్ గౌడ్ ఏర్పాటు చేసిన వినాయకుడి వద్ద నిర్వహించిన పూజ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.గణేష్ నవరాత్రుల సందర్బంగా ఉప్పల్ లో ఏర్పాటు చేసిన మహాగణనాధుని దర్శించుకొని ప్రత్యేక పూజలు పరమేశ్వర్ రెడ్డి నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ...విఘ్నాలను తొలగించే ఆ విగ్నేశ్వరుడీ ఆశీస్సులతో ఉప్పల్ ప్రజలందరూ ఆయు ఆరోగ్యాలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని వారు కోరుకున్నట్లు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో వినాయక మండప సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## పాలకులు మోదు నిద్ర వీడి రైతులకు యూరియాను అందించేలా చర్యలు తీసుకోవాలి..

**దేవర శ్రీనివాస్**



**నాంపల్లి,హైద్రాబాద్,ఆగస్టు29 (సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్రంలో పలు పంటల సాగు ముమ్మరంగా కొనసాగుతున్న సమయంలో యూరియా కొరత వల్ల రైతులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని భారతీయ జనతా పార్టీ అనుబంధ కిసాన్ మోర్చా తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు దేవర శ్రీనివాస్ కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. ఈ సందర్భంగా దేవర శ్రీనివాస్ మాట్లాడుతూ...పొలంలో ఉండాల్సిన రైతన్నలు ప్రభుత్వ నిర్లక్ష్యము కారణంగా ఎరువుల దుకాణాల ముందు పడిగాపులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రోజంతా క్యూలలో నిలబడి యూరియా ఒక బస్తా కోసం ఎదురుచూపులు చూడాల్సి వచ్చిందన్నారు. సకాలంలో పంటలకు అవసరమయ్యే యూరియా సరఫరా చేయటంలో ప్రభుత్వ వైఫల్యం పట్ల రైతాంగం తీవ్ర ఆగ్రహంతో ఉందని యూరియా కొరతను యుద్ధ ప్రాతిపదికన తొలగించటానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని కిసాన్ మోర్చా డిమాండ్ చేస్తుందన్నారు.యూరియా కొరతను అడ్డుపెట్టుకొని అనేక చోట్ల బ్లాక్ లో అమ్ముతున్నారని,ప్రైవేట్ వ్యాపారులు బస్తాకు 70 శాతం దాకా అదనంగా వసూలు చేస్తూ రైతులను నిలువు దోపిడీ చేస్తున్నారని తెలిపారు.వీరిని రాష్ట్ర ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని భారతీయ జనతా పార్టీ అనుబంధ కిసాన్ మోర్చా డిమాండ్ చేస్తుందన్నారు.తెలంగాణ పాలకులు మోదు నిద్ర వీడి యూరియా కొరత సమస్యను సత్వరమే తీర్చేలా చర్యలు తీసుకోవాలని దేవర శ్రీనివాస్ కోరారు.

## ముంపు గ్రామాలలో అధికారులు సురక్షిత ప్రాంతంలో గ్రామస్తులు..



**నిజాంపేట,ఆగస్టు29(సూర్యరేఖ)** గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు కామారెడ్డి జిల్లా బీబీపేట పెద్ద చెరువు గండి పడడంతో చెరువు కట్ట ఏ క్షణంలో అయినా తెగిపోతుందనే నేపథ్యంలో ముందస్తు చర్యగా అధికారులను ముంపు గ్రామాలు అయినటువంటి నస్కల్ రాంపూర్,నందగోకుల్,గ్రామాలకు పంపించారు.గ్రామస్తులకు భరోసాగా రాత్రి వేళలో గ్రామంలోనే అధికారులు బస చేయడం జరిగింది.ఈ సందర్భంగా తాహసిల్దార్ శ్రీనివాస్ మాట్లాడుతూ... బిబిపేట చెరువు కట్ట ప్రమాదపు స్థాయిలో ఉన్నందున ఎంపీడీవో,రెవెన్యూ,పోలీస్ శాఖ సిబ్బందితో పాటు 40 మంది ఎస్డీఆర్ఎఫ్ బృందాలు అలర్ట్ గా ఉన్నాయని తెలిపారు.ముంపు గ్రామాల ప్రజలను నస్కల్ గ్రామంలోని రైతు వేదిక,హైస్కూల్ లో నివాసం ఏర్పాటు చేసి గ్రామస్తులకు ఉదయం టిఫిన్ తో పాటు మధ్యాహ్న భోజనాన్ని అందిస్తూ సురక్షిత ప్రాంతాల్లో ఉంచడం జరిగిందన్నారు. బీబీపేట చెరువు వద్ద ఉన్నటువంటి గండిని పూడ్చి వేసే పనిలో అధికారులు శ్రమిస్తున్నారని తెలిపారు. చెరువుకట్ట తెగిపోతే అల్లర్టుగా అన్ని శాఖల వారిని అందుబాటులో ఉంచారని ప్రజలు ధైర్యంగా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలోఎంపీడీవో రాజిరెడ్డి,డిప్యూటీ తాహసిల్దార్ రమ్యశ్రీ,ఆర్ఐ ప్రీతి,ఇన్చార్జ్ ఎంపీఓ వెంకటనరసింహారెడ్డి కార్యదర్శిలు నర్సింలు ప్రశాంత్ గౌడ్ మమత,గ్రామస్తులు లింగంగౌడ్ నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# మెదక్-సిద్దిపేటకు ఆర్టీసీ బస్సు బంద్






**నిజాంపేట,ఆగస్టు29(సూర్యరేఖ)** భారీ వర్షాల నేపథ్యంలో నందిగామ గ్రామం వద్ద బ్రిడ్జి కూలిపోవడం వల్ల మెదక్ నుంచి సిద్దిపేటకు వెళ్లే ఆర్టీసీ బస్సులు నిలిపి వేశారు.మెదక్ నుంచి సిద్దిపేటకు వెళ్లే ప్రయాణికులు అత్యవసర సమయంలో ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని తెలిపారు.నీటి ప్రభావం తగ్గిన వెంటనే ప్రత్యామ్నాయంగా ఆర్ అండ్‌బీ అధికారులు తాత్కాలిక రోడ్డును వేయించి రవాణాను పునరుద్ధరిస్తామన్నారు.అలాగే సిద్దిపేట జిల్లా బస్ డిపో,దుబ్బాక బస్ డిపో యాజమాన్యం ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా నిజాంపేట వరకు బస్సులను నడిపిస్తున్నారు.దీంతో ప్రయాణికులు నిజాంపేట నుండి రాయిలాపూర్ సుతార్ పల్లి గ్రామాల నుండి రామాయంపేటకు ప్రయాణాన్ని కొనసాగిస్తున్నారు.నందిగామలో తాత్కాలిక రోడ్డు ఏర్పాటు చేసేంతవరకు ప్రయాణికులకు తిప్పలు పడాల్సిందే అంటున్నారు.

## వినాయక విగ్రహం దగ్గర అన్నదానం ప్రారంభించిన నారాయణపేట జిల్లా ఎస్పీయోగేష్ గౌతమ.






**నారాయణపేట,ఆగస్టు29(సూర్యరేఖ)** నారాయణపేట ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం దగ్గర జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ పూజా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం విగ్రహం దగ్గర పోలీసులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్పీమాట్లాడుతూ...ప్రజలంతా వినాయక చవితి ఉత్సవాలను సంతోషంగా జరుపుకోవాలని అందరూ సుఖసంతోషలతో సంతోషంగా ఉండాలని ప్రజలకు,పోలీసులకు అంతా మంచి జరగాలని ఆ గణనాథుని పార్థించడం జరిగిందని ఎస్పీ తెలిపారు.వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా నారాయణపేట జిల్లా పరిధిలో మొత్తం1485 గణేష్ విగ్రహాలను ప్రతిష్టించడం జరిగిందని వాటికి జియో ట్యాగ్ చేయడం జరుగుతుందని ఏక్కడ ఎలాంటి సమస్య ఉన్న వెంటనే పోలీసులు తెలుసుకొని సమస్యను పరి ష్కరించడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. వినాయక మండపాల దగ్గర వాలంటీర్లు తప్పకుండ ఉండాలని పోలీసు వారు తనిఖీకి వచ్చిన సమయంలో వారికి సహకరించాలని జిల్లా పరిధిలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని సోషల్ మీడియాపై పూర్తిస్థాయి నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని,ఎవరైన ఇతర మతస్తులను కించపరిచే విధంగా పోస్టులు చేస్తే వారి పైచట్ట ప్రకారం కఠినచర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ హెచ్చరించారు.శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఉత్సవాలలో డీజేలను నిషేధించడం జరిగిందని ఎస్పీ తెలిపారు.జిల్లాలో ఏక్కడ ఎలాంటి సమస్యలున్న వెంటనే సంబంధిత పోలీసులకు లేదా డయల్100కి,24ఌ7 పోలీస్ కంట్రోల్ రూమ్ 8712 670399కి సమాచారం ఇవ్వాలని ఎస్పీతెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ.ఎండి రియాజ్ హుల్ హక్,సిఐ శివశంకర్ ఆర్ఐ నరసింహ,ఎస్ఐలు వెంకటేశ్వర్లు నరేష్, ఆర్మూడ్ రిజర్వ్ పోలీస్ ఎస్బి,డిసిఆర్ బి,డిపిఓ స్టాఫ్,హెూంగర్డ్స్ సిబ్బంది,ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# పల్లెగడ్డ గ్రామ ప్రజలకు అండగా మాజీ ఎమ్మెల్యే ఎస్.రాజేందర్ రెడ్డి




**నారాయణపేట,ఆగస్టు 29(సూర్యరేఖ)** గ్రామ ప్రజలు దేవాదాయశాఖ భూమిలో ఇండ్లు నిర్మించుకున్నారని,వాటిని వెంటనే తొలగించాలంటూ దేవాదయశాఖ వారు కోర్టు నుంచి ఉత్తర్వులు పంపించడాన్ని మాజీ ఎమ్మెల్యే ఎస్. రాజేందర్ రెడ్డి ఖండించారు.వందేండ్ల క్రితమే వారు ఇక్కడ ఇండ్లు నిర్మించుకున్నారని ప్రభుత్వానికి కరెంటు బిల్లులు చెల్లిస్తూ.! పంచాయతీ కార్యాలయానికి ఇంటిటాక్స్ త్రాగునీటి టాక్స్, కడుతున్న సందర్భంలో ఈ గ్రామస్తులకు ఎలా నోటీసులు జారీ చేస్తారని ప్రశ్నించారు.అందులో భాగంగా2018లో 11 మందికి నోటీసులు జారీ చేయగా అప్పటి జిల్లా కలెక్టర్ దాసరిహరిచందనతో మాట్లాడి పల్లెగడ్డ గ్రామంలో ఇండ్లునిర్మించిన భూమిని గ్రామకంఠం భూమిగా మార్చాలని ప్రభుత్వానికి నివేదిక సమర్పించామన్నారు.ఇది ఇలా ఉండగా గ్రామస్తులు అధైర్య పడొద్దని వారికి అండగా ఉంటానని హామీ ఇవ్వడం జరిగింది. కోర్టు నుంచి నోటీసులు వస్తే సొంతంగా లాయర్‌ను ఏర్పాటు చేసి పల్లెగడ్డ గ్రామస్తులకు న్యాయం జరిగే విధంగా పోరాటం చేస్తానన్నారు.ఈ నెలలో మరో 25 మందికి నోటీసులు రావడం విశేషంగా ఉందని, అందుకు మీరు గ్రామస్తులు ఎవరు భయాందోళనకు గురి కావద్దని,ఎవరూ భయపడవలసిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. గ్రామంలో ఇండ్లతో పాటు పాఠశాల గ్రామ పంచాయతీ భవనాన్ని నిర్మించారన్నారు. ప్రభుత్వ ఆస్తులను కూల్చివేస్తారా అని ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో నారాయణపేట జిల్లా మాజీ జడ్పీ వైస్ చైర్మన్ గౌని సురేఖరెడ్డి, మరికల్ మండలం మాజీ వైస్ ఎంపీపీ రవికుమార్,మండల పార్టీ అధ్యక్షుడు లంబడి తిరుపతయ్య,సీనియర్ నాయకులు రాజవర్ధన్ రెడ్డి, సంపత్ కుమార్ మండల కార్యదర్శి కృష్ణారెడ్డి, నాయకులు మురళి, హనుమంతు,అనిమిరెడ్డి,వీర బసంత్ రామస్వామి నారాయణ హచ్. శ్రీనివాసులు,మథిన్,తదితరులు పాల్గొన్నారు.

### బీబీపేట చెరువును సందర్శించిన ఎస్ఐ రాజేష్



**నిజాంపేట,ఆగస్టు29(సూర్యరేఖ)** గత నాలుగు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు కామారెడ్డి జిల్లా బిబిపేట పెద్ద చెరువు బుంగ పడిన విషయం తెలిసిందే..బిబిపేట చెరువును నిజాంపేట ఎస్ఐ రాజేష్,తో పాటు రాంపూర్ గ్రామ ప్రజలు సందర్శించి బుంగను పూడ్చేలా ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టామని తెలిపారు.అందుబాటులో గల గ్రామాల యువకులు చెరువు వద్దకు వచ్చి వారికి తోచిన సహాయం చేసినట్లయితే ముంపు గ్రామాల ప్రజలకు రక్షణ కల్పించిన వారిని అవుతామని తెలవడంతో రాంపూర్ గ్రామ ట్రాక్టర్ యజమానులు స్వచ్ఛందంగా మట్టిని చెరువు వద్దకు తరలించి గండిని పూడ్చే ప్రయత్నాలు చేపడుతున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కోఆప్షన్ సభ్యులు గౌస్,దుబ్బరాజా గౌడ్,రాంపూర్ గ్రామ యువకులు ఉన్నారు.

### ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖాగుప్తాను కలసిన కొత్తూరు గీత..



**నాంపల్లి,హైద్రాబాద్,ఆగస్టు29 (సూర్యరేఖ)** ఢిల్లీ రాష్ట్ర ముఖ్యమంత్రి రేఖాగుప్తాను ఆమె నివాస కార్యాలయంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు జీని బంగారయ్య,తో పాటు బిజెపి జాతీయ కౌన్సిల్ సభ్యురాలు కొత్తూరు గీత,లు మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

### సరస్వతీనగర్ కాలనీ వినాయక మండపం వద్ద అన్నదాన కార్యక్రమం..



**ఉప్పల్,ఆగస్టు29(సూర్యరేఖ)** బీఆర్ఎస్ నాయకులు నరసింహ సరస్వతి నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో శుక్రవారం అన్నదానం చేయడం జరిగింది.బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయిజన్ శేఖర్ పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...విఘ్నేశ్వరుని ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. వినాయక చవితి ఉత్సవాలను భక్తిశ్రద్ధలమధ్య శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు.ఈ అన్నదాన కార్యక్రమంలో నాచారం డివిజన్లోని వివిధ పార్టీల నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### భక్తులు కోనేరులోకి వెళ్ళవద్దు..

ఆలయ ఈవో



**కామారెడ్డి,ఆగస్టు29(సూర్యరేఖ)** కామారెడ్డి నియోజకవర్గం బిక్నూర్ మండలం శివారులోని సిద్ధరామేశ్వర ఆలయ సమీపంలో ఉన్న కోనేరు పూర్తిగా నిండడంతో భక్తులు కోనేరులోకి వెళ్ళవద్దని ఆలయ కార్యనిర్వహణ అధికారి పద్మ శ్రీధర్ భక్తులకు విజ్ఞప్తి చేశారు.గురువారం భారీ వర్షం కారణంగా కోనేరు నిండడంతో కోనేరు చుట్టూ పక్కల ఆలయ సిబ్బందిని నియమించారు.కోనేరు 70 అడుగుల లోతు ఉంటుందని భక్తులు కోనేరులోకి వెళ్ళవద్దని భక్తులకు విజ్ఞప్తి చేశారు.

# యుద్ధ ప్రాతిపాదికన పనులు పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్

**కామారెడ్డి,ఆగస్టు29(సూర్యరేఖ)**



యుద్ధపాతిపాదికన రోడ్డు మరమత్తు పనులు చేయించి కాలానికి రవాణా సౌకర్యం కల్పించాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్ వన్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ అధిక వర్షాల వల్ల సంభవించిన వరద అనంతరం ఆయా పునరుద్ధరణ పనులను పరిశీలించారు.అధిక వర్షాలతో ముంపుకు గురైన కామారెడ్డి జిల్లా కేంద్రంలోని జి.ఆర్ కాలనీలో పర్యటించి ప్రజల సాధారణ జీవనానికి ఇబ్బంది కలగకుండా చేపట్టిన విద్యుత్,డ్రైనేజ్,త్రాగునీరు సరఫరా రహదారుల పునరుద్ధరణ,తదితర పనులను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కామారెడ్డి జిల్లా బిక్కనూరు మండలంలోని బిక్కనూరు వాగుపై గల చెక్ డ్యామ్ ను పరిశీలించి వెంటనే మరమ్మత్తు పనులు పూర్తి చేసి,నీరు నిల్వ ఉండేలా చూడాలని ఇరిగేషన్ అధికారులకు సూచించారు. బిక్నూరు మండల కేంద్రంలోని జడ్పీఎస్ లో ఏర్పాటు చేసిన వరద బాధితుల కేంద్రాలను పరిశీలించి ప్రజలకు కల్పించిన సౌకర్యాలపై ఆరా తీసి పునరావాస కేంద్రంలో ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని తెలిపారు జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...మూడు రోజుల నుండి నిరంతరాయంగా కురుస్తున్న వర్షాలతో ప్రజలను అప్రమత్తం చేసి ఎలాంటి సమస్య వచ్చినా ప్రజలకు ఇబ్బంది సహాయక చర్యల కోసం జిల్లాలో నాలుగు ఎస్డిఆర్ఎఫ్ మరియు రెండు ఎన్ డిఆర్ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచడం జరిగిందని,జిల్లా కేంద్రంలోని నింపునకు గురైన జి.ఆర్ కాలనీలో ప్రజలతో పాటు జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన పునారావాసన కేంద్రాలలో అన్ని సౌకర్యాలు కల్పించి వేడి వేడి ఆహారాన్ని శుద్ధమైన త్రాగునీరు అందించడం జరుగుతుందని తెలిపారు.దెబ్బతిన్న రహదారులు విద్యుత్ సరఫరా యుద్ధ ప్రాతిపాదికన పునరుద్ధరణ రించబడుతున్నాయని ఆయన తెలిపారు.

## హబ్సిగూడ ఓయూ క్యాంప్ బస్తీలలో పర్యటించిన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కంది శ్రవణ్ రెడ్డి





**ఉప్పల్,ఆగస్టు29(సూర్యరేఖ)** హబ్సిగూడ డివిజన్ లో ఓయూ 3,4,5వ క్యాంప్స్ బస్తీలో వర్షాల వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతూ బస్తీలకు వెళ్ళే రహదారులు ఇబ్బందికరంగా మారడంతో బస్తీ యువకులు అందరూ కలిసి మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కంది శ్రవణ్ రెడ్డి దృష్టికి తీసుకురావడం జరిగింది. స్పందించిన శ్రవణ్ రెడ్డి అయా ప్రాంతాలలో శుక్రవారం పర్యటించివారి సమస్యలు తెలుసుకోవటం జరిగింది.అక్కడ నెలకొన్న సమస్యలను ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారం చేస్తామని వాళ్ళకి మనోధైర్యం కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో హబ్సిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విజయకుమార్,డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ధర్మేంద్ర నాయక్(ధర్మా), హబ్సిగూడ శ్రీరామ్ మందిరం చైర్మెన్ చింతలబాబు సీనియర్ నాయకులు జావిద్ శంకర్,అస్లాం,ఇర్ఫాన్, తదితరులు పాల్గొన్నారు.

# తుది ఓటరు జాబిత రూపకల్పనకు రాజకీయ పార్టీలు సహకరించాలి





జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్

**నారాయణపేట,ఆగస్టు29(సూర్యరేఖ)**మండల కేంద్రాలు,గ్రామ పంచాయతీలు,వార్డుల వారీగా విడుదలచేసి నముసాయిదా ఓటరు జాబితా పై అభ్యంతరాలను ఈ నెల 30 వరకు స్వీకరించడం జరుగుతుందని,అభ్యంతరాల పరిష్కారం అనంతరం వచ్చే నెల 2న,వార్డు,గ్రామ పంచాయతీల వారీగా ఫోటో తో కూడిన తుది ఓటరు జాబితాను వెల్లడిస్తా మని జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేశారు.సమావేశానికి స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్,రెవె న్యూ అదనపు కలెక్టర్ శ్రీను హాజరయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం జిల్లాలోని అన్ని పంచాయతీ కార్యాలయాల్లో వార్డుల వారీగా ముసాయిదా ఓటర్ల జాబితాను అనుసరించి ఓటర్లు,పోలింగ్ కేంద్రాలవివరాలను ఈ నెల 28న ప్రదర్శించడం జరిగిందన్నారు. ముసాయిదా జాబితా, పోలింగ్ కేంద్రాల విషయంలో ఎలాంటి అభ్యంతరాలు ఉన్న ఈనెల 30వరకు స్వీకరించడం జరుగుతుందని, 31న,డీపీవో ఆధ్వర్యంలో అభ్యంతరాల పరిష్కారం జరుగుతుందని,అనంతరం సెప్టెంబర్ 2న,తుది ఓటరు జాబితాను విడుదల చేస్తామని ఆమె తెలిపారు.జిల్లాలోని ధన్వాడ,మరికల్,ఊట్కూర్ మండలాలలో 650 మంది ఓటర్లకు మించి ఉన్న పోలింగ్ కేంద్రాలు 8 ఉన్నాయని,అభ్యంతరాల స్వీకరణ తర్వాత ఆయా పోలింగ్ కేంద్రాలపై తుది నిర్ణయం తీసుకుందామని సమావేశంలో నిర్ణయించారు.ఈ నెల30న(శనివారం)మండల స్థాయిలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని,ఆ సమావేశంలో పోలింగ్ కేంద్రాలు,ఓటరు జాబితాపై అభ్యంతరాలు తెలపవచ్చని కలెక్టర్ తెలిపారు.వచ్చిన అభ్యంతరాలను ఈ నెల 31న పరిష్కరించి తుది ఓటరు జాబిత విడుదల చేస్తామని,ఇందుకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని ఆమె కోరారు.ఈ సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్,నగర అధ్యక్షుడు పోషల్ వినోద్,కాంగ్రెస్ పార్టీ నగరఅధ్య క్షుడు సలీం,బీఆర్ఎస్ పార్టీ సీని యర్ నాయకుడు సుదర్శన్ రెడ్డి,నగర అధ్యక్షుడు సాగర్,టిడిపినాయ కుడు రాఘవచౌదరి, తదితరులు పాల్గొన్నారు.

## మర్రిగూడెంలో గణపతి నవరాత్రుల ఉత్సవాల్లో పాల్గొన్న నెమలి అనిల్ కుమార్



**ఉప్పల్,ఆగస్టు29(సూర్యరేఖ)**మల్లాపూర్ డివిజన్ మర్రిగూడెంలో సిద్ధి వినాయక యూత్ అసోసియేషన్ పెద్ది శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి నవరాత్రుల ఉత్సవాల్లో గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## చెరువులు వాగుల వద్ద సెల్ఫీలు ప్రాణాంతకం..

**అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు హెచ్చరిక చేసిన జిల్లా ఎస్పీ డి.వి.శ్రీనివాసరావు**





**రామాయంపేట,ఆగస్టు 29(సూర్యరేఖ)**జిల్లా వ్యాప్తంగా గత కొద్ది రోజులుగా కురిసిన భారీ వర్షాలు తగ్గు ముఖం పడుతున్నప్పటికీ చెరువులు, కుంటలు వాగులు వంకలు ఇంకా ఉధృతంగా ప్రవహిస్తున్నాయి.ఈ పరిస్థితుల్లో ప్రజలు నిర్లక్ష్యం ప్రదర్శిస్తే ప్రాణనష్టం సంభవించే ప్రమాదం ఉందని జిల్లా ఎస్పీ డి.వి.శ్రీనివాసరావు హెచ్చరించారు. ప్రజలు ఆసక్తి కోసం లేదా సెల్ఫీలు తీసుకునే మోజుతో చెరువులు,వాగులు,వంకల వద్దకు వెళ్లడం చాలా ప్రమాదకరమని ఎస్పీ స్పష్టం చేశారు.ఇలాంటి నిర్లక్ష్యం కారణంగా గతంలో అనేక ప్రాణాలు బలైపోయిన ఉదాహరణలు ఉన్నాయని గుర్తు చేశారు.

**భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి..**

“ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రవాహాలు,చెరువులు, వాగుల దగ్గరికి వెళ్లకూడదు.ప్రాణ భద్రతే ప్రధానమని గుర్తుంచుకోవాలి.వర్షాలు తగ్గుతున్న సమయంలో కూడా అప్రమత్తంగా ఉండాలి..పోలీసులు ఇచ్చే సూచనలను తప్పనిసరిగా పాటించాలి,ప్రమాదకర ప్రదేశాలకు వెళ్ళరాదని అందరూ అర్థం చేసుకోవాలి” అని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.అలాగే విపత్తు సమయంలో పోలీసు సిబ్బందికి సహకరించాలని,అప్రమత్తతతో ఉండాలని ప్రజలకు సూచించారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తెలుగు భాషా దినోత్సవం..





**మందమర్రి,ఆగస్టు29(సూర్యరేఖ)** తెలుగు భాషా దినోత్సవం,జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కళాశాలలో శుక్ర వారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గిడుగు వెంకట రామ్మూర్తి చిత్రపటానికి పూల మాలలు వేసి తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కె శ్రీనివాస్ రావు మాట్లాడుతూ...తెలుగు వాడుక భాష ఉద్యమ పితామహుడు గిడుగు వెంకటరామ్మూర్తి అని అన్నారు.గ్రాంధిక భాషలో ఉన్న తెలుగు వచనాన్ని ప్రజల వాడుకభాషలోకి తీసుకువచ్చి,నిత్య వ్యవహరంలోని భాషలోని అందాన్ని తెలియచెప్పిన మహనీయుడని అన్నారు.ఆంధ్రదేశంలో వ్యవహరిక భాషా ఉద్యమానికి మూల పురుషుడు,బహు భాషా శాస్త్రవేత్త చరిత్ర కారుదు,సంఘ సంస్కర్త, హేతువాది అని ఆయన సేవలను స్మరించుకున్నారు. అలాగే ఇదే రోజున హాకీ మాంత్రికుడుగా పేరొందిన మేజర్ ధ్యాన్ చంద్ జయంతిని పురస్కరించుకుని జాతీయ క్రీడా దినోత్సవాన్ని నిర్వహించారు.ఈయన మొట్ట మొదటి సారిగా ఒలంపిక్స్ లో గోల్డ్ మెడల్ ని భారత దేశానికి సాదించి పెట్టిన ఘనుడని పేర్కొన్నారు.ఈ సందర్భంగా కళాశాల తెలుగు అద్యాపకుడైన జి.శ్రీనివాస్ ను అద్యాపకులందరూ శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో అద్యాపకులు,తదితరులు పాల్గొన్నారు.

# లాలాగూడ రైల్వే డిగ్రీ కళాశాలలో ఘనంగా తెలుగు భాషా దినోత్సవం






**హైదరాబాద్,ఆగస్టు29(సూర్యరేఖ)** సికింద్రాబాద్ లాలాగూడ రైల్వేడిగ్రీ కళాశాలలో తెలుగు విభాగంలో తెలుగు లెక్చరర్ పున్న ధనలక్ష్మి ఆధ్వర్యంలో గిడుగు వెంకటరామమూర్తి పంతులు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని తెలుగు భాషా దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్. సుశీల్ తుకారం అంబాద్కర్ ప్రసంగిస్తూ.. ఏభాష అయినా దానికదే గొప్పతనాన్ని సంతరించుకుంది. తెలుగు భాషా గొప్పతనం భాష,ఛందస్సు, అలంకారాలతో కూడినది తెలుగు భాష,భాషా సౌందర్యాన్ని వర్ణించిన తీరు,సొగసు విద్యార్థులు ఎల్లవేళల భాషను వినడంతో పాటు చదవడం, రాయడం మాట్లాడుతూ ఉండాలని భాషపై పట్టు సాధించాలని తెలిపారు. అలాగే ఈ కార్యక్రమంలో కళాశాల కామర్స్ విభాగం డా.సోపాన్ కాశీనాథ్, కెమిస్ట్రీ విభాగం డా.గణేష్ బంగాళే,ఆంగ్ల విభాగం జంషీద్,రేష్మ ,మేనేజ్ మెంట్ విభాగం రమాదేవి, కామర్స్ విభాగం చంద్రకళ,సునీత,శ్వేతా మేడం, మాథెమాటిక్స్ శ్రీదేవి,హింది విభాగం డా.సంధ్యాదాస్ కళాశాలలోని విద్యార్థిని విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఉస్మాన్ సాగర్‌కు కొనసాగుతున్న వరద..8 గేట్లు ఎత్తివేత







మూసీకి పోటెత్తిన వరద..

**రాజేంద్రనగర్,ఆగస్టు29(సూర్యరేఖ)** రాష్ట్రంలో కురుస్తోన్న భారీ వర్షాలకు జలాశయాలకు వరద పోటెత్తుతోంది.దీంతో అధికారులు గేట్లను ఎత్తి వరదనీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.ఎగువ నుంచి ఉస్మాన్ సాగర్ కు సైతం భారీగా వరద ప్రవాహం ఉండడంతో..8గేట్లను ఎత్తి దిగువకు నీటిని విడుదల చేశారు.ఉస్మాన్‌సాగర్ జలాశయానికి 900 క్యూసెక్కుల వరద వస్తున్నది.దీంతో ఎనిమిది గేట్లు ఎత్తి 4,096 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. ఉస్మాన్‌సాగర్ పూర్తిస్థాయి నీటి మట్టం 1790 అడుగులు.ప్రస్తుతం 1789.45 అడుగుల వద్ద ఉన్నది.అదేవిధంగా హిమాయత్ సాగర్ జలాశయానికి 800 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుండటంతో 3 గేట్లు ఎత్తి 2,300 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం1763.50 అడుగులు. కాగా, ప్రస్తుతం 1762 అడుగులు నీటిమట్టం ఉన్నది.

**నార్సింగి ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్డు మూసివేత..**

ఎగువ నుంచి జంట జలాశయాలకు భారీగా వరద వస్తున్నది.ఉస్మాన్ సాగర్,హిమాయత్ సాగర్ జలాశయాలు పూర్తిస్థాయిలో నిండటంతో జలమండలి అధికారులు ఉస్మాన్‌సాగర్ 8 గేట్లు ఎత్తారు. మూసీ నదిలో వరద ఉధృతి పెరగడంతో మంచి రేవుల బ్రిడ్జిపై నుంచి వరద ప్రవహిస్తున్నది. అప్రమత్తమైన అధికారులు నార్సింగి వద్ద ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్డును మూసివేశారు.సర్వీస్ రోడ్డు ఎంట్రీ, ఎగ్జిట్‌ను మూసివేడంతో మంచిరేవుల-నార్సింగి మార్గంలో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. ఈ నేపథ్యంలో వాహనదారులు ఇతర మార్గాల ద్వారా వెళ్లాలని అధికారులు సూచించారు.

# వరద బాధితులకు బియ్యం,నగదు సాయం



నానమ్మ జ్ఞాపకార్థం గ్రామస్తులను ఆదుకున్న సంఘ సేవకుడు రాజిరెడ్డి..





**రామాయంపేట,ఆగస్టు29(సూర్యరేఖ)** గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో మండల పరిధిలోని ఆర్ వెంకటాపూర్ గ్రామం జలమయం అయింది.పోసాని కుంట తెగిపోవడంతో ఇళ్లలోకి నీరు చేరి నిత్యవసర వస్తువులు,బియ్యం తడిసిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.ఈ నేపథ్యంలో గ్రామానికి చెందిన ప్రముఖ సంఘ సేవకుడు వెంకుగారి రాజిరెడ్డి బాధితులను ఆదుకునేందుకు ముందుకొచ్చారు. హైదరాబాద్‌లో నివాసముంటున్న రాజిరెడ్డి తన నానమ్మ రంగమ్మ జ్ఞాపకార్థం వరద బాధితులకు సాయం అందించారు.శుక్రవారం గ్రామంలోని ప్రతి కుటుంబానికి 25 కిలోల బియ్యం రూ.1,000 నగదు పంపిణీ చేశారు.వ్యక్తిగతంగా హాజరుకాలేకపోయినా, ఆయన తరపున ఈ సాయాన్ని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్(టీయూటిడబ్ల్యూజేయు ఐజేయూ) నాయకుల చేతుల మీదుగా పంపిణీ చేశారు.

**సేవాభావం ప్రశంసనీయం..**

ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి.జి.శ్రీనివాస శర్మ మాట్లాడుతూ... "విపత్కర పరిస్థితుల్లో ముందుకొచ్చి వరద బాధితులకు చేయూతనిచ్చిన రాజిరెడ్డి సమాజ సేవకుడిగా నిలిచారు.బడుగు,బలహీన వర్గాలకు ఆయన అందిస్తున్న సాయం ప్రశంసనీయం" అని అన్నారు.రామాయంపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బసన్నపల్లి మల్లేశం మాట్లాడుతూ..."వెంకటాపూర్ ప్రజల సమస్యలను పత్రికల ద్వారా వెలుగులోకి తెచ్చాం..ఇలాంటి విపత్తు సమయంలో రాజిరెడ్డి వంటి సేవాదృక్పథం ఉన్న వ్యక్తుల సహాయం ఎంతో అవసరం" అని పేర్కొన్నారు.జిల్లా అధికారులు కూడా వెంటనే వరద బాధితులకు బియ్యం నిత్యావసర వస్తువులు పంపిణీ చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే జిల్లా కోశాధికారి వూడెం దేవరాజ్ రామాయంపేట మాజీ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మద్దెల సత్యనారాయణ,ప్రధాన కార్యదర్శి పటేరి రాము,జర్నలిస్టులు బల్ల యాదగిరి, రామచంద్రరెడ్డి,సర్దార్ సింగ్,సురేష్,గ్రామస్తులు పాల్గొన్నారు.

## లిటిల్ ఫ్లవర్ డిగ్రీ కాలేజీలో ఘనంగా తెలుగు భాషా దినోత్సవం..




**ఉప్పల్,ఆగస్టు29(సూర్యరేఖ)** ఉప్పల్ లిటిల్ ఫ్లవర్ డిగ్రీ కాలేజ్ లో తెలుగు భాషా దినోత్సవంను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాలేజ్ డైరెక్టర్ రెవ.బ్రదర్ జాన్, ప్రిన్సిపాల్ జయంతిరెడ్డి,తెలుగు విభాగ లెక్చరర్ నీలిమ,లు పాల్గొన్నారు.ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర రచయితల సంఘం అధ్యక్షులు డా.నాళేశ్వరం శంకరం హాజరయ్యారు.ప్రార్థన గీతంతో పాటు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.తన ప్రసంగంలో ఆయన తెలుగు భాష గౌరవం, ప్రాధాన్యం,దాని పరిరక్షణలో యువత పాత్ర గురించి విద్యార్థులను ఉత్సాహపరిచారు.తరువాత విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.పాటలు,నృత్యాలు, వక్తృత్వం ద్వారా వారు తెలుగుభాష వైభవాన్ని ప్రతిబింబించారు.


## రామాయంపేట పట్టణంలో నీటి సమస్య పరిష్కారానికి జేసిబితో చర్యలు..

కామారెడ్డి రోడ్డులో మురికి నీటి ప్రవాహం తొలగింపు..



**రామాయంపేట,ఆగస్టు29(సూర్యరేఖ)** రామాయంపేట పట్టణంలో కురిసిన భారీ వర్షాల కారణంగా కామారెడ్డి రోడ్డులోని జనతా మెస్ వద్ద నీటి మునిగిపోవడం స్థానిక ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగించింది.ఈ సమస్యపై మంత్రివర్యుల సూచన మేరకు మున్సిపల్ అధికారులు తక్షణ చర్యలు చేపట్టారు.శనివారం మురికినీరు రోడ్డు మీద నిల్వ ఉండకుండా, సాఫీగా ప్రవహించేలా జేసిబి ద్వారా డ్రైనేజీ కాల్వల్లోని మట్టిని తొలగించే పనులు నిర్వహించారు.దీంతో నీరు బయటకు పోవడానికి మార్గం కల్పించబడింది.అధికారులు మాట్లాడుతూ.. ప్రజల సమస్యలను శీఘ్రంగా పరిష్కరించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎం.దేవేందర్,ఎస్సైబాలరాజు, నాయకుడు రాజేష్,సుప్రభాతరావు,మున్సిపల్ మేనేజర్ రఘువరన్,ఏఈ మహేష్,శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు దివంతగ ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డికి సంతాపం తెలపనున్న రాష్ట్ర శాసనసభ



**ఉప్పల్,ఆగస్టు29 (సూర్యరేఖ)** ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని ఉప్పల్ శాసనసభ నియోజకవర్గం మాజీ సభ్యులు బండారి రాజిరెడ్డి మృతి పట్ల శనివారం నుంచి జరగనున్న శాసనసభ సమావేశాల్లో తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది.ఈ మేరకు శాసనసభ కార్యదర్శి సంతాప ప్రతిపాదన కుటుంబ సభ్యులకు పంపారు.బండారి రాజిరెడ్డి 2009 నుండి 2014 వరకు ఉప్పల్ శాసనసభ నియోజకవర్గం నుండి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభకు ప్రాతినిధ్యం వహించారు.వీరు గతంలో కాప్రా మున్సిపాలిటీ చైర్మన్ గా పని చేశారు.2012లో తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి సభ్యుడిగా కూడా పని చేశారు.రాజిరెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు.ఆయన 2025,మే 8వ తేదిన మరణించారు.

# రామాయంపేట మండలంలో 1,687ఎకరాల్లో పంట నష్టం

**వరి,మొక్కజొన్న,సోయా పంటలు నీట మునిగి రైతుల ఆవేదన..**





**రామాయంపేట,ఆగస్టు29 (సూర్యరేఖ)** గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు తోడుగా ఎగువ ప్రాంతాల నుండి వచ్చిన వరద ప్రవాహం రామాయంపేట మండలంలోని పలు గ్రామాల పంటలను దెబ్బతీసింది. వరి, మొక్కజొన్న, సోయా,కూరగాయల పంటలు నీట మునగడంతో పాటు,కొన్ని ప్రాంతాల్లో ఇసుక మేటలు పేరుకోవడం వల్ల రైతులు తీవ్రంగా ఆందోళన చెందుతున్నారు.

**వ్యవసాయశాఖ పరిశీలన..**

శనివారం రామాయంపేట పట్టణ శివారు సహా పలు గ్రామాల్లో పంట నష్టాన్ని వ్యవసాయ శాఖ అధికారులు పరిశీలించారు.ఈ సందర్భంగా ఇంచార్జ్ సహాయ వ్యవసాయ సంచాలకులు రాజనారాయణ మాట్లాడుతూ..."ప్రాథమిక అంచనా ప్రకారం రామాయంపేట మండల వ్యాప్తంగా 16 గ్రామాల్లో 1,687ఎకరాల పంటలకు నష్టం వాటిల్లింది.ఈ పంటలు సుమారు1,002 మంది రైతులకు సంబంధించినవి. వరి, మొక్కజొన్న,సోయా, కూరగాయల పంటలు మునిగిపోయాయి.కొన్ని చోట్ల ఇసుక మేటలు కూడా పేరుకున్నాయి.మా విస్తీర్ణాధికారులు అన్ని దెబ్బతిన్న పొలాలను పరిశీలించి,జిల్లా ఉన్నతాధికారులకు నివేదిక పంపుతున్నారు" అని తెలిపారు.రాజనారాయణ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ... ఎవ్వరూ అధైర్యపడకూడదని పొలాల్లో నీరు నిల్వ ఉండకుండా తొలగించే చర్యలు తీసుకోవాలని ఎరువుల వాడకం, పురుగుమందుల పిచికారిని కొన్ని రోజుల పాటు వాయిదా వేసుకోవాలని సూచించారు.వర్షాలు ఆగిన తర్వాత 19:19:19 లేదా 13:0:45 వంటి పోషకాలను లీటరుకు 5-10 గ్రాముల చొప్పున నీటిలో కలిపి పిచికారీ చేయడం ద్వారా పంటలు మళ్లీ కోలుకునే అవకాశం ఉందని సూచించారు.అదేవిధంగా చెరువులు ఇంకా ఉప్పొంగి ప్రవహిస్తున్న నేపథ్యంలో రైతులు అక్కడికి వెళ్లకూడదని హెచ్చరించారు.

# అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ చాటాలి

**జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్**




**నారాయణపేట,ఆగస్టు29(సూర్యరేఖ)** నారాయణపేట జిల్లాకు చెందిన క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభచాటి నారాయణపేట జిల్లాకు పేరు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ అన్నారు.జిల్లాకు చెందిన దాదాపు75 మంది విద్యార్థులు వివిధ క్రీడా పోటీలలో పాల్గొని జాతీయ స్థాయిలో ప్రతిభచాటి వెండి,బంగారు పతకాలు సాధించడం ఎంతోసంతోషంగా ఉందని చెప్పారు.జాతీయ క్రీడాదినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో వివిధ క్రీడలలో జాతీయ స్థాయిలో పాల్గొన్న క్రీడాకారులు వారివ్యాయామ విద్య ఉపాధ్యాయులు,కోచ్‌ల సన్మాన కార్యక్రమాన్ని జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేశారు.స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కార్యక్రమాన్ని ప్రారంభించగా జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.ఎంతో కఠిన,కఠోర సాధన చేస్తే గాని జాతీయ స్థాయికి వెళ్ళలేమన్నారు.కానీ మనజిల్లాకు చెందిన ఇంతమంది విద్యార్థినీ,విద్యార్థులు,జాతీయ స్థాయిలో ప్రతిభ చాటడం జిల్లాకే గర్వ కారణం అన్నారామె.ప్రతిభ చాటిన క్రీడాకారులను సన్మానించడం మా బాధ్యత అన్నారు.జిల్లాకు చెందిన క్రీడాకారులకు జిల్లా యంత్రాంగం ప్రోత్సాహం ఎప్పటికీ ఉంటుందని ఆమె భరోసా ఇచ్చారు.క్రీడలు క్రమశిక్షణ,లైఫ్ స్కిల్స్ నేర్పుతాయన్నారు.ఆటలతో పాటు చదువుముఖ్యమని చెప్పారు.జాతీయ స్థాయిలో ప్రతిభచాటిన విద్యార్థులను అంబాసిడర్లుగా చేస్తాం అన్నారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ మాట్లాడుతూ...వెనకబడిన జిల్లాగా పేరున్న నారాయణపేట ప్రాంతంలో క్రీడల పరంగా అన్ని వసతులు లేక పోయినా ఉన్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని జాతీయ స్థాయికి వెళ్లడం గొప్పవిషయం అన్నారు. క్రీడల పరంగా జిల్లాకు మంచి పేరు ఉందన్నారు. జాతీయ స్థాయిలో ప్రతిభచాటిన విద్యార్థులు గ్రామీణ ప్రాంత క్రీడాకారులకు ఆదర్శంగా నిలవాలన్నారు.భేటీ పడావో బేటి బచావో కార్యక్రమంలో భాగంగా జాతీయ స్థాయిలో ప్రతిభ చాటిన ఇద్దరు క్రీడా కారులను అంబాసిడర్లుగా ఎంపిక చేసి ఆడపిల్లలను ప్రోత్సహిస్తామని తెలిపారు.విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్ మాట్లాడుతూ...ఇంత మంది విద్యార్థులు జాతీయస్థాయి క్రీడలలో పాల్గొని ప్రతిభ చాటడం జిల్లాకు గర్వకారణం అన్నారు. ఇంతటితో ఆగకుండా ఇక ముందు ఆపై స్థాయిలో ప్రతిభ చాటాలన్నారు.జిల్లా నుంచి ఒలింపిక్ క్రీడలకు ఎంపిక కావాలని ఆయన ఆకాంక్షించారు డీవైఎస్ఓ వెంకటేష్ మాట్లాడుతూ...ధన్వాడ కేజీబీవీలో రెజ్లింగ్ హాల్ ఏర్పాటుకు నారాయణపేట స్టేడియం మైదానంలో ట్రాక్ ఏర్పాటు కోసం జిల్లా కలెక్టర్ కొన్ని లక్షల నిధులను మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. అలాగే మైదానంలో క్రీడాకారులకు కావాల్సిన క్రీడా పరికరాలు గాని మైదానాల అభివృద్ధి చేయడానికి కృషిచేస్తున్నారని క్రీడాకారులకు కలెక్టర్ ఇస్తున్న ప్రోత్సాహం మరువలేనిదని ఆయన చెప్పారు.అంతకు ముందు కార్యక్రమంలో జాతీయ స్థాయిలో ప్రతిభచాటిన జిల్లావిద్యార్థులు బాలా మణి,బసంత్ మాట్లాడుతూ..కలెక్టర్ ఇచ్చిన ప్రోత్సాహంతో తాము భారతదేశం తరపున క్రీడల్లో పాల్గొని సత్తాచాటుతామని తెలిపారు. జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా జాతీయ స్థాయిలో ప్రతిభ చాటిన 52 క్రీడాకారులను కలెక్టర్ శాలువా మెమెంటో తో సన్మా నించారు.ఈ కార్యక్రమంలో పీజికల్ డైరెక్టర్లు సాయినాథ్ వెంకటప్ప అనంతసేన, నరసింహులు రవికుమార్ స్వప్న సౌమ్య,కోచ్లు రఘు, శ్రీనివాస్ హారిక క్రీడాకారులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరి జీవితంలో విఘ్నాలు తొలగాలి

**సతీష్ బాడ్ల**



**నాంపల్లి,హైద్రాబాద్,ఆగస్టు29(సూర్యరేఖ)** జియాగూడ 2 బీ,హెచ్,కే కాలనీ బీఆర్ అంబెద్కర్ వెల్ ఫెర్ అస్సోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో పూజలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అస్సోసియేషన్ చీఫ్ పెట్రన్ భారతీయ జనతా పార్టీ అనుబంధ తెలంగాణ రాష్ట్ర ఎస్సీ మోర్చ మాజీ అధికార ప్రతినిధి సతీష్ బాడ్ల హాజరై పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... వినాయక చవితి పర్వదినాన ప్రతి ఒక్కరి జీవితంలో విఘ్నాలు తొలగి అందరు సుఖ,సంతోషాలతో ఉండాలని,వినాయక ఉత్సవాలు జరిగే తొమ్మిది రోజులపాటు మండపాల్లో అత్యంత భక్తి,శ్రద్ధలతో జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో అస్సోసియేషన్ అధ్యక్షులు నర్సింగ్ రావు సలహాదారులు శ్రీరాములు,జుగల్ కిషోర్,సహా కార్యదర్శి సతీష్ హెుడ్కర్,కిశోర్ సింగ్,రామ్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షాలకు దెబ్బతిన్న రహదారులు పరిశీలించిన తాహసిల్దార్ రాజినీకుమారి..

**త్వరితగతిన రోడ్డు పనులు పూర్తి చేస్తామని హామీ..**



**రామాయంపేట,ఆగస్టు29(సూర్యరేఖ)** రామాయంపేట మండల పరిధిలోని ప్రగతి ధర్మారం గ్రామం వద్ద రామాయంపేట,గజ్వేల్ రహదారి అకాల వర్షాల కారణంగా దెబ్బతింది.ఈ నేపథ్యంలో మండల రెవెన్యూ అధికారి తాహసిల్దార్ రజినీకుమారి శనివారం రహదారి పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించారు.రోడ్డు పనులను తక్షణమే పూర్తి చేసి,ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు.వర్షాల కారణంగా రహదారులు దెబ్బతినడం వల్ల ప్రయాణికులు వాహనదారులు ఎదుర్కొంటున్న కష్టాలను తగ్గించేందుకు సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుంటూ త్వరితగతిన పనులు పూర్తి చేయనున్నట్టు ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ గౌస్ నవీన్, సిబ్బంది, గ్రామపంచాయతీ కార్యదర్శి మహేందర్,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాట్రియాల్ గ్రామంలో చెరువు బండ తెగిపోవచ్చనే భయంతో కుటుంబాల తరలింపు..

**కలెక్టర్ ఆదేశాల మేరకు 9 కుటుంబాలకు ఆహార సహాయం..**




**రామాయంపేట,ఆగస్టు29(సూర్యరేఖ)** కామారెడ్డి జిల్లా రామాయంపేట మండలం కాట్రియాల్ గ్రామపంచాయతీ పరిధిలోని పన్యా తండాకు చెందిన 9 కుటుంబాలను జాగ్రత్త చర్యలలో భాగంగా శుక్రవారం మధ్యాహ్నం 2 గంటల సమయంలో సురక్షిత ప్రాంతానికి తరలించారు. కాట్రియాల్ గ్రామంలోని పెద్దచెరువు బండ తెగిపోవచ్చనే భయంతో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ చర్య చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ప్రజల ప్రాణ,ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు చర్యగా వారిని జెడ్‌పీహెచ్ఎస్ కాట్రియాల్ పాఠశాలలో నివాసం కల్పించారు.ఈ సందర్భంగా తరలించబడిన కుటుంబాలకు ప్రభుత్వం తరపున 5 కిలోల బియ్యం,సగం కిలో పప్పు,నూనె పంపిణీ చేయబడింది.అధికారులు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించనున్నట్లు వెల్లడించారు.

## బెల్లంపల్లిలోని పాఠశాలల వద్ద పాముల సంచారం విద్యార్థుల్లో భయాందోళనలు.!

**బెల్లంపల్లి,ఆగస్టు29(సూర్యరేఖ)** బెల్లంపల్లి పట్టణంలోని పలు ప్రభుత్వ పాఠశాలల వద్ద పాముల సంచారం విద్యార్థులు,తల్లిదండ్రులను తీవ్ర ఆందోళనకు గురి చేస్తోంది.ఇటీవల వర్షాలు కురవడంతో పాఠశాలల చుట్టుపక్కల గడ్డి,పొదలు విస్తారంగా పెరిగి ఉండటంతో పాములు ఎక్కువగా కనిపిస్తున్నాయని స్థానికులు చెబుతున్నారు.శుక్రవారం మున్సిపల్ కమిషనర్ రమేష్‌ను తల్లిదండ్రులు కలసి సమస్యను వివరించగా,ఆయన తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గడ్డి,పొదలు తొలగించి శుభ్రతా కార్యక్రమాలు చేపట్టాలని,విద్యార్థుల భద్రతకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు విజ్ఞప్తి చేశారు.పాఠశాలలకు వస్తున్న చిన్నారులు పాములను చూసి భయాందోళన చెందుతున్నారని ఉపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు సకాలంలో చర్యలు తీసుకోవాలని, విద్యార్థుల ప్రాణాలకు ఎటువంటి ప్రమాదం కలగకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

## రిపబ్లిక్ ఆ పార్టీ ఆఫ్ ఇండియా(ఏ) జిల్లా కమిటీ రద్దు..

**పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుంగపిండి రమేష్**



**మందమర్రి,ఆగస్టు 29 (సూర్యరేఖ)** రిపబ్లిక్ ఆ పార్టీ ఆఫ్ ఇండియా (ఏ) మంచిర్యాల జిల్లా కమిటీని రద్దు చేస్తున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుంగపిండి రమేష్ శుక్రవారం పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...త్వరలో నూతన కమిటీని ఏర్పాటు చేస్తానని స్పష్టం చేశారు.నూతన కమిటీ ఏర్పాటు చేసే వరకు ఎవరు పార్టీ పేరు చెప్పి ఏలాంటి కార్యక్రమాలు చేయరాదని,పార్టీకి విరుద్ధంగా ఎవరైనా కార్యక్రమాలు చేపడితే వారిని పార్టీ నుండి బహిష్కరణకు గురవుతారని తెలిపారు.

# పుష్పాలవాగు కాలువ తెగిపోవడంతో పంటల నష్టం





**ప్రజల సమస్యలపై విచారం వ్యక్తం చేసిన మాజీ ఎమ్మెల్యే శ్రీమతి పద్మాదేవేందర్ రెడ్డి..**

**రామాయంపేట,ఆగస్టు29 (సూర్యరేఖ)** పర్వతాపూర్,కాట్రీయాల్ మధ్యలో తెగిన పుష్పాలవాగు కాలువను శనివారం మెదక్ మాజీ శాసన సభ్యురాలు పద్మాదేవేందర్ రెడ్డి సందర్శించారు. అకస్మాత్తుగా కురిసిన వర్షాలతో కాలువ తెగిపోవడం,పొలాలు కొట్టుకుపోవడం, పంటలు దెబ్బతినడం వల్ల రైతులు ఎదుర్కొంటున్న కష్టాలను ఆమె స్వయంగా పరిశీలించారు.

**ప్రజల దయనీయ పరిస్థితి..**

పర్వతాపూర్,కిషన్ తండా గ్రామాల ప్రజలు జలదిగ్బంధంలో చిక్కుకొని,తాగునీరు లేకపోవడం విద్యుత్ సరఫరా నిలిచిపోవడం వలన తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు వివరించారు. ఈ పరిస్థితులను దగ్గరగా చూసిన పద్మాదేవేందర్ రెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ, బాధితుల సమస్యలను అధికారుల దృష్టికి తీసు కెళ్తానని హామీ ఇచ్చారు.

**ఇతర ప్రదేశాల పరిశీలన..**



కాట్రీయాల్ గ్రామంలో ఇటీవల మంటల్లో కాలిన పూరిగుడిసెను,చిన్న చెరువు కట్టను,అలాగే అలుగును కూడా ఆమె సందర్శించారు. బాధిత కుటుంబాలను ఓదార్చి వారికి అవసరమైన సహాయం అందేలా కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రామాయంపేట బాదిచంద్రం, ఉమామహేశ్వర్ పర్వతాపూర్ టీఆర్ఎస్ నాయకులు బోయిన స్వామి సుభాష్ కిషన్ ఈశ్వర్,శంకర్,డప్పు విజయ్ రాజు కాట్రీయాల్ మాజీ సర్పంచ్ మైలారం షాములు శ్రీశైలం రెడ్డి బిక్షపతి సాకలి స్వాములు, రాజుసెట్ సత్యపాల్ మధ్య ప్రభాకర్ భైగిరి కుమార్, బెల్లం మల్ రెడ్డి,ప్రతాపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎరువులను అధిక ధరలకు విక్రయించిన.. కృత్రిమ కొరత సృష్టించిన చర్యలు తప్పవు

**జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్**

**నారాయణపేట,ఆగస్టు29 (సూర్యరేఖ)** జిల్లాలో ఎరువులను అధిక ధరలకు విక్రయించిన.. కృత్రిమ కొరత సృష్టించిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ హెచ్చరించారు. ఇప్పటికే జిల్లాలో 80 శాతం ఎరువుల విక్రయాలు సాఫీగా సాగాయని,మరో పక్షం రోజుల పాటు కొనసాగే 20 శాతం ఎరువుల విక్రయాలు అలాగే ఉండాలని ఆమె సూచించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లా ఎరువుల డీలర్లకు జిల్లా స్థాయి సమీక్షా సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సమావేశానికి కలెక్టర్ ముఖ్యఅ తిథిగా హాజరై మాట్లాడారు... జిల్లాలోని అందరు అధీకృత డీలర్లు ఎరువుల వ్యాపార లావాదేవీలు నిర్వ హించుటలో వ్యవసాయశాఖ సూచించిన నియమాలు/జాగ్రత్తలు తప్పని సరిగా పాటించాలని ఆదేశించారు. లేని పక్షంలో సంబంధిత చట్ట ముల ప్రకారం తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎరువులు విక్రయించేందుకు సరైన లైసెన్సు తప్పనిసరిగా ఉండాలనీ,అలాగే లైసెన్సు నూతనీకరణ కోసం30 రోజుల ముందుగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఎంఆర్ పి (అసలు) ధరల కన్నా ఎక్కువ ధరకు విత్తనాలు ఎరువులు/పురుగుమందులు రైతులకు విక్రయించరాదన్నారు. ఎరువులు తప్పని సరిగ ఈ-పాస్ (ఈ-పోస్) యంత్రం ద్వారానే అమ్మా లని,ఈ-పాస్ (ఈ-పోస్) మిషన్ లో ప్రతి రోజు "క్లోసింగ్ బ్యాలెన్స్" నమోదు చేయాలని చెప్పారు. ఎరువులు





రైతులందరికి అందుబాటులో ఉండేటట్లు చూడాలన్నారు. ఒకే రైతుకు ఎక్కువ మొత్తంలో అమ్మరాదన్నారు. ఎరువులతో పాటు ఎటు వంటి ఇతర ప్రొడక్ట్స్ ను రైతులకు బలవంతంగా విక్రయించరాదని,అలా చేస్తే ఆ డీలర్లపై తగిన చర్యలు తీసుకుంటామన్నారు. రైతులకు అమ్మిన ఎరువుల సంబంధించిన బిల్లులు వాటికి తప్పని సరిగా ఇవ్వాలన్నారు. స్టాక్ బోర్డ్ (నిల్వపట్టిక)ధరల పట్టిక తప్పనిసరిగా కొనుగోలు దారులకు కనబడునట్లుగా ప్రదర్శించాలన్నారు. ప్రతి రోజు నిల్వ పట్టిక తప్పనిసరిగా "అప్ డేట్ చేయాలన్నారు. ఎరువుల అమ్మకం విషయములో ఫారం-"0"లు లైసెన్సులో నమోదు కాకుండా ప్రొడక్టు అమ్మరాదు,నిల్వచేయరాదని తెలిపారు. లైసెన్సు డీ లర్ల షాపులో స్పష్టంగా కనిపించేటట్లు ప్రదర్శించాలని,దుకాణం పేరు (నేమ్ బోర్డు) డోర్/షాప్ నెంబరు తప్పనిసరిగా కనబడేటట్లు పెయింట్ చేయించాలన్నారు. స్టాక్ రిజిస్టరు బిల్లు పుస్తకం విధిగా మండల వ్యవసాయ అధికారి/సహాయ వ్యవసాయ సంచాలకులచే సర్టిపై (సంతకం) చేయించుకోవాలని,లేనిచో అమ్మకం ప్రారంభించరాదన్నారు. స్టాక్ రిజిస్టరు తప్పని సరిగా ప్రతి సవంత్సరం మార్చుకోవాలన్నారు. అమ్మకాలు ముగియగానే ఏ రోజు ఆ రోజు రిజిస్టరులో నిల్వలు సరి చూసుకొని"అప్ డేట్ చేయాలని సూచించారు. ప్రతిరోజు ఉదయం అమ్మకం ప్రారంభానికి ముందురోజు నిల్వలు స్టాక్ రిజిస్టర్అప్ డేట్ చేశా మోలేదో సరి చూసుకోవాలన్నారు. దుకాణంలో స్టాక్ రిజిస్టరు బిల్లు పు స్తకం,ఇన్ వాయిస్ లు అందుబాటులో ఉండాలనీ అధికారులు పరిశీలనకు వచ్చినప్పుడు తప్పని సరిగా చూపించాలనీ,షాపుగాని లేక గోడా న్ మార్చినపుడు క్రొత్త డోర్ నంబర్ లైసెన్సులో విధిగా నమోదు చేయా లన్నారు. సమావేశంలో డీఎస్పీ నల్లపు లింగయ్య మాట్లాడుతూ...ఎరువుల విక్రయాలు విషయంలో డీలర్లు జాగ్రత్తగా ఉండాలన్నారు. ఉన్న స్టాక్ ను సక్రమంగా విక్రయించాలని చెప్పారు. ఇటీవలే నారాయణపేట మండలం జిలాల్ పూర్ గ్రామం వద్ద అక్రమంగా తరలిస్తున్న 34 బస్తాల యూరియాను పట్టుకుని కేసునమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్,వ్యవసాయ శాఖ ఏవోలుఏ ఈవోలు,జిల్లాకు చెందిన ఎరువుల డీలర్లు పాల్గొన్నారు.

# భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి కరపత్రాలను ఆవిష్కరించిన పోతగాని గోపాల్ గౌడ్

**ఉప్పల్,ఆగస్టు29 (సూర్యరేఖ)** భాగ్యనగర్ గణేష్ ఉత్సవసమితి వారి ఆదేశాల మేరకు ఉత్సవ సమితి వారి కరపత్రాలను నాచారం డివిజన్ లో ఉప్పల్ అసెంబ్లీ కోకన్వీనర్ పోతగాని గోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పోతగాని గోపాల్ గౌడ్ మాట్లాడుతూ...పూజలు అందుకుంటున్న ప్రతి గణపతి మండపానికి వెళ్లి వారికీ తగిన సూచనలు సలహాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాచారం డివిజన్ కల్చరల్ ఇంచార్జ్ మంజుల వాణి, గందమల్ల గోపి,మొర నర్సింహా రెడ్డి,యాదగిరి పార్వతి కళావతి లావణ్య ఇతర కాలనీవాసులు భక్తులు పాల్గొనడం జరిగింది.



## విగ్రహ దాత నసీరుద్దీన్ కు సన్మానం..




**నిజాంపేట,ఆగస్టు29(సూర్యరేఖ)** మండల కేంద్రంలో కౌండిన్య బాలల వినాయక సంఘం మూడవ వార్షికోత్సవంలో భాగంగా విగ్రహ దాత ఎండి.నసీరుద్దీన్,ను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... హిందూ ముస్లిం ఐక్యతను చాటే విధంగా గణపతి విగ్రహానికి సహకరించి హిందూ ముస్లిం భాయ్ బాయ్ అనే పదానికి నిదర్శంగా నిలిచిన నసిరుద్దీన్,కు కౌండిన్య వినాయక బాలల సంఘం చిన్నారులు కృతజ్ఞతలు తెలుపుతూ వారి కుటుంబ సభ్యులకు ఆ విఘ్నేశ్వరుని దీవెనలు ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో తిరుమల స్వామి ఆలయ డైరెక్టర్ పెద్ద పైడి రాజిరెడ్డి,కౌండిన్య వినాయక బాలల సంఘం సభ్యులు నవదీప్ గౌడ్,నిహాల్ గౌడ్,బత్తుల సాయిసాత్విక్ చంద్రకాంత్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## మార్కండేయనగర్ లో ఘనంగా గణేష్ నవరాత్రులు..



**రాజేంద్రనగర్,ఆగస్టు29 (సూర్యరేఖ)**మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని మార్కండేయనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణేష్ మండలంలో భక్తిశ్రద్ధలతో నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. పూజా కార్యక్రమాలలో మహిళలు భారీ సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసారు. పూజా కార్యక్రమాలలో విడెం రమేష్,రావుల నవీన్,భాస్కర్,వర్కాల చందు, మామిడిశెట్టి శ్రీనివాస్ కైరంకొండ శంకర్,పరమేష్, సాయి,శ్రేయన్ ఆర్ధిక్,లలిత,పద్మమ్మ యాదమ్మ, లత,అరుణ,గంజి ధనలక్ష్మి,సావిత్రి విజయ, తదితరులు పాల్గొన్నారు


## వరద సమస్యలు పరిష్కారానికి కృషి..

**నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి**





**నాగల్ గిద్ద,ఆగస్టు29(సూర్యరేఖ)**ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రోడ్ల దెబ్బతినడంతోపాటు వరద సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తున్నట్లు నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు శుక్రవారం మండల పరిధిలోని సామతాండకు వెళ్లే రోడ్డు ఇటీవల వర్షాలకు పూర్తిగా దెబ్బతినడంతో దాన్ని పరిశీలించారు. దీంతోపాటు మండల పరిధిలోని ఏసాగి,గౌడ్గం జన్వాడ,కారా ముంగి,గ్రామ శివారులో ప్రవహిస్తున్న మంజీరానది పరివాహక ప్రాంతాలలో నీటిలో మునిగిన పంటలను ఎమ్మెల్యే పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ... పంట నష్టాన్ని,త్వరతగతిని అంచన వేయాలని వ్యవసాయ అధికారులకు సూచించారు. ఆయన వెంట తాహసిల్దార్ శివకృష్ణ పిఏసిఎస్సి చైర్మన్ శ్రీకాంత్ వైస్ చైర్మన్ అంజిరెడ్డి,మాజీ సర్పంచులు అనిత,గుండె రావు,అనిల్ పటేల్, మనోహర్ రావు పాటిల్,అంబ్రెష్ గడ్డే,రహీం, నారాయణ జాదవ్,తదితరులు పాల్గొన్నారు.






# ‘మహావతార్ నరసింహ’ కలెక్షన్స్.. దేశాన్ని ఏకం చేసిన గర్జన

‘మహావతార్ నరసింహ’ కలెక్షన్స్ పరంగా రికార్డ్ క్రియేట్ చేసింది. జులై 25న విడుదలైన ఈ యానిమేటెడ్ చిత్రానికి ప్రపంచవ్యాప్తంగా ఆదరణ లభించింది. సినిమా రిలీజై ఆరు వారాలు పూర్తి అయినప్పటికీ కొన్నిచోట్ల హౌస్‌ఫుల్ కలెక్షన్స్‌తో రన్ అవుతుంది. దీంతో ఈ చిత్రం కలెక్షన్స్ పరంగా అరుదైన మైలురాయిని అందుకుంది. ఈ మేరకు చిత్ర యూనిట్ ఒక పోస్టర్‌ను పంచుకుంది. ‘మహావతార్ నరసింహ’ చిత్రం రూ. 300 కోట్ల గ్రాస్ క్లబ్‌లో చేరిపోయింది. ఇండియా బిగ్గెస్ట్ యానిమేటెడ్ చిత్రంగా నిలిచిందంటూ నిర్మాణ సంస్థ హొంబాలే ఫిల్మ్స్ ప్రకటించింది. దేశాన్ని ఏకం చేసిన నరసింహ గర్జన అంటూ పేర్కొంది. శ్విన్ కుమార్ దర్శకత్వంలో హొంబలే ఫిల్మ్స్ సమర్పణలో శిల్పా ధవాన్, కుశల్ దేశాయ్, చైతన్య దేశాయ్ సంయుక్తంగా ‘మహావతార్ నరసింహ’ యానిమేటెడ్ చిత్రాన్ని తెరకెక్కించారు. తెలుగులో గీతా ఆర్ట్స్ బ్యానర్ నుంచి అల్లు అరవింద్ విడుదల చేశారు. కేవలం తెలుగులోకే రూ. 47 కోట్ల నెట్ రాబట్టి రికార్డ్ క్రియేట్ చేసింది.

# వాడి ప్రేమకథలో వేలు పెడితే ఇలాగే ఉంటుంది.. ‘మోగ్లీ’ గ్లింప్స్





రోషన్ హీరోగా నటిస్తున్న చిత్రం ‘మోగ్లీ’ తాజాగా ఈ చిత్రం నుంచి గ్లింప్స్ విడుదలైంది. రాజీవ్ కనకాల- సుమ వారసుడిగా చిత్రపరిశ్రమలో ఎంట్రీ ఇచ్చిన రోషన్ ‘మోగ్లీ’ ప్రేమకథతో వస్తున్నాడు. తాజాగా విడుదలైన గ్లింప్స్ నాని వాయిస్‌తో మొదలౌతుంది. 25 సంవత్సరాలు నిండని ఓ కుర్రాడు 30 మందిని తిండి, నిద్ర లేకుండా పరిగెత్తించాడంటూ నాని వాయిస్‌తో డైలాగ్ ప్రారంభమౌతుంది. వాడు గ్యాంగ్ స్టర్ కాదు, క్రిమినల్ కాదంటూనే వాడి కథేంటో తెలుసుకోవాలంటే మోగ్లీ చూడాలని చెప్పాడు. ఇందులో హీరోయిన్‌గా సాక్షి సాగర్ నటించారు. కలర్‌ఫోటో సినిమా దర్శకుడు సందీప్ రాజ్ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు.




# పెళ్లి పీటలెక్కనున్న విశాల్.. హీరోయిన్ సాయి ధన్సికతో నిశ్చితార్థం

కోలీవుడ్ అగ్ర నటుడు విశాల్, నటి సాయి ధన్సిక వివాహ బంధంలోకి అడుగుపెట్టనున్నారు. నేడు విశాల్ విశాల్ పుట్టినరోజు సందర్భంగా వీరి నిశ్చితార్థం చెన్నైలోని విశాల్ నివాసంలో అత్యంత సన్నిహితులు, కుటుంబ సభ్యుల సమక్షంలో జరిగింది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఈ జంట తమ ప్రేమ విషయాన్ని మే నెలలోనే వెల్లడించిన విషయం తెలిసిందే. నిజానికి ఈరోజు వీరి వివాహం జరగాల్సి ఉండగా.. నడిగర్ సంఘం భవన(తమిళ ఫిల్మ్ అసోసియేషన్) నిర్మాణ పనులు పూర్తి కావాల్సి ఉన్నందున వివాహాన్ని వాయిదా వేసుకున్నారని తెలుస్తోంది. హీరోయిన్ ధన్సిక విషయానికి వస్తే.. హీరోయిన్ పక్కన జూనియర్ ఆర్టిస్ట్‌గా కెరీర్ మొదలుపెట్టిన ఈ అమ్మడు రజనీకాంత్ కబాలి సినిమాతో ఒక్కసారిగా స్టార్ హీరోయిన్‌గా మారింది. ఈ సినిమాలో సూపర్ స్టార్ కూతురిగా నటించడంతో అందరి కళ్లు ఈ ముద్దుగుమ్మపై పడ్డాయి. అనంతరం తమిళంతో పాటు తెలుగులో ఫుల్ బిజీగా మారింది ఈ అమ్మడు.



# బీర్ అనేది ఒక ఎమోషన్.. ఆసక్తికరంగా తమన్నా కొత్త వెబ్ సిరీస్ ట్రైలర్

ఇటీవలే ‘ఓదెల 2’తో ప్రేక్షకులను అలరించిన మిల్కీ బ్యూటీ తమన్నా ఈసారి వెబ్ సిరీస్‌తో అలరించడానికి ప్రేక్షకుల ముందుకు వస్తుంది. నటి తమన్నా బాలీవుడ్ నటి డయానా పెంటీ ప్రధాన పాత్రల్లో వస్తున్న తాజా వెబ్ సిరీస్ ‘డు యూ వనా పార్ట్‌నర్’ కాలిన్, అర్చిత్‌కుమార్ ఈ వెబ్ సిరీస్‌కు సంయుక్తంగా దర్శకత్వం వహిస్తుండగా.. ప్రముఖ ఓటీటీ ‘అమెజాన్ ప్రైమ్ వీడియో’ ఒరిజినల్ సిరీస్‌గా ఈ చిత్రం రుపోందుతుంది. ఈ వెబ్ సిరీస్ సెప్టెంబర్ 12 నుంచి స్ట్రీమింగ్ కాబోతుండగా.. తాజాగా ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. కార్పోరెట్ జాబ్‌లతో విసిగిపోయిన ఇద్దరు స్నేహితులు స్వయంగా బీర్ తయారు చేసి కంపెనీ పెడదం అనుకుంటారు. ఈ క్రమంలో వారికి ఎదురైన అనుభవాలు ఏంటి అనేది ఈ వెబ్ సిరీస్ స్టోరీ అని తెలుస్తుంది. కామెడీ అండ్ థ్రిల్లర్‌గా ఈ సిరీస్ రాబోతుంది.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,